ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 118 | మంగళవారం 27 జనవరి 2026 | పేజీలు - 12 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

**న్యూఢిల్లీ (తెలుగోడు), జనవరి 26 :**

దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ (మిగతా 2లో)

## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

### రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీల సందేశం



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శభాకాంక్షలు తెలియ జేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు (మిగతా 2లో)



# అమరావతిలో గణతంత్ర గర్జన





- 77వ గణతంత్ర వేడుకలకు వేదికగా అమరావతి ...
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్...
- 11 ప్రత్యేక దళాల పరేడ్, 22 శాఖల శకటాలతో ప్రభుత్వ ప్రాధాన్యతల ప్రదర్శన...
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణ...
- భూములిచ్చిన రైతుల్లో భావోద్వేగం 'అమరావతియే రాజధాని' సందేశం..

**అమరావతి (తెలుగోడు), జనవరి 26 :**

నవ్యాంధ్ర రాజధాని అమరావతి చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర విభజన అనంతరం మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేదికగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. హైకోర్టు సమీపంలోని విశాలమైన మైదానంలో జాతీయ పతాకం రెపరెపలాడుతుంటే.. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదం గగనమంత ఎత్తున వినిపించింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ (మిగతా 2లో)

# భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు



## చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 26 :**

భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇరాన్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత (మిగతా 2లో)

# సైరా.!



## పాదయాత్రకు విజయసాయిరెడ్డి ?

- విడదీయలేని బంధానికి బీటలు.. జగన్ కోటరీపై నేరుగా ఆరోపణలు
- తన పతనానికి జగన్ చుట్టూ వున్న వర్గమే కారణమంటున్న సాయి
- లిక్కర్ స్కామ్‌తో చిచ్చు..జూన్ నుంచి పాదయాత్రతో ప్రజా క్షేత్రంలోకి
- బిజెపి దిశగా అడుగులా.. కొత్త వేదికలా.. సొంత కుంపటా..?

వివరాలు 2లో

# రిపబ్లిక్‌డే రోజూ మోసమే




- గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించిన కూటమి ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు మోసం.. పీ-4, పెన్షన్లలో నూ మోసం
- అమరావతి రైతన్నలకు దగా.. ప్రభుత్వ వైఫల్యం.. వెల్లంపల్లి శ్రీనివాస్

**తాడేపల్లి (తెలుగోడు), జనవరి 26 :**

రాష్ట్ర గవర్నర్‌తో కూడా కూటమి ప్రభుత్వం పచ్చి అబద్ధాలు మాట్లాడించిందని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. రిపబ్లిక్ డే లాంటి పవిత్రమైన రోజున సైతం గవర్నర్ ప్రసంగంలో అసత్యాలను చొప్పించడం దుర్మార్గమని మండిపడ్డారు. సోమవారం జనవరి 26న తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఎన్నికల్లో గెలవడానికి 'సూపర్ సిక్స్' పేరుతో ప్రజలను పచ్చిగా మోసం చేశారని (మిగతా 2లో)

# పదివేల కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం



## రాజస్థాన్‌లో దాడులు చేసి పట్టుకున్న అధికారులు

**జయపుర (తెలుగోడు), జనవరి 26 :**

రిపబ్లిక్ డే వేళ ఇంటెలిజెన్స్ అధికారులు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు రాజస్థాన్‌లో 10వేల కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. నాగౌర్ జిల్లాలోని ఓ ఫామ్‌హౌస్‌లో స్మగ్లింగ్ నెట్‌వర్క్ పని చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఫామ్‌హౌస్‌పై దాడి చేయగా.. 187 బస్తాల అమ్మోనియం నైట్రేట్‌తో పాటు డిటోనేటర్లు, డిటోనేటర్ వైర్లు, ఇతర పేలుడు పదార్థాలు లభ్యమైనట్లు తెలిపారు. వీటిని అక్రమ మైనింగ్‌లో వాడుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. సులేమాన్‌ఖాన్ అనే వ్యక్తి అరెస్ట్ చేసి, విచారణ చేపట్టామన్నారు. ప్పటివరకు ఈ పేలుడు పదార్థాలను ఎవరెవరికి సరఫరా చేశారు. ఇందులో ఇతర రాష్ట్రాల ముఠాలకు కూడా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు నిందితుడు ఈ పేలుడు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందన్నారు. నిందితుడిపై గతంలోనూ పేలుడు పదార్థాల సరఫరాకు సంబంధించి పలు కేసులు నమోదయ్యాయన్నారు.

# అమరావతిలో గణతంత్ర వేడుకలు అభినందనీయం

## రాజ్యాంగస్ఫూర్తితో అభివృద్ధి - డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి (తెలుగోడు), జనవరి 26 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర (మిగతా 2లో)

# టెక్నాలజీతో వేగవంతమైన పాలన

- పాలనకు టెక్నాలజీ శక్తివంతమైన ఆయుధం..
- ఏఐతో ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, కచ్చితత్వం..
- డేటా ఆధారిత నిర్ణయాలే భవిష్యత్ పాలనకు పునాది..
- శాఖల మధ్య డేటాఅనుసంధానం, డేటా లేక్ వ్యవస్థకు ప్రాధాన్యం..
- వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజల వేలికొనలకే ప్రభుత్వ సేవలు..
- అన్ని శాఖల్లోనూ డేటా అనుసంధానం తప్పనిసరి..
- సిఎం చంద్రబాబు..

**అమరావతి (తెలుగోడు), జనవరి 26 :**

సాంకేతికత అంటే కేవలం సౌకర్యం మాత్రమే కాదని, పారదర్శకమైన, వేగవంతమైన, ప్రజాపరమైన పాలనకు అది శక్తివంతమైన ఆయుధమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ పై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాలనా యంత్రాంగానికి సరికొత్త దిశానిర్దేశం చేశారు. 2026 సంవత్సరాన్ని 'టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్'గా ప్రకటించిన ముఖ్యమంత్రి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్‌ను సమర్థంగా వినియోగించి ప్రభుత్వ సేవలను నేరుగా సామాన్యుడి ముంగిటకు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సేవల్లో ఏఐ పాత్రను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను మానవ ప్రమేయం లేకుండా, అత్యంత వేగంగా కచ్చితంగా పరిష్కరించే సామర్థ్యం ఏఐకి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. పనితీరులో లోపాలున్న ఉద్యోగులను గుర్తించి, వారికి ఆధునిక శిక్షణ ఇచ్చి నిరంతర పర్యవేక్షణ ద్వారా టెక్నాలజీ వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేవలం ఫైళ్ల కదలికలకే పరిమితమయ్యే పాలన కాకుండా, గణాంకాలు డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకునే విధానాన్ని అవలంబించాలని సీఎం స్పష్టం చేశారు. వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరును సమీక్షించిన ఆయన, శాఖల మధ్య డేటా అనుసంధానం అత్యంత కీలకమని అన్నారు. డేటా లేక్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని (మిగతా 2లో)



# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు



(మొదటి పేజి (తరువాయి)

నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



(మొదటి పేజి (తరువాయి)

తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు. ఆమె ప్రసంగం ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువలను రక్షించడానికి, ఇంకా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి వారి నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు.

# భారత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

(మొదటి పేజి (తరువాయి)

బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. 'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా, స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సందేశమి÷-చారు. భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్‌ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో ...
రూబియో పేర్కొన్నారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గతంలో భారత్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో విలువైన జ్ఞాపకం. భారత్, ఫ్రాన్స్‌ల బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఫిబ్రవరిలో కలుద్దాం అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సందేశం వెలువరించారు. భారతీయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది. భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. ఐరోపా యూనియన్‌తో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకువెళ్లాలని కోరుకుంటున్నాం యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ తెలిపారు.

# సైరా.. విజయసాయిరెడ్డి పాదయాత్ర



**అమరావతి (తెలుగోడు) జనవరి 26 :**

వైఎస్ రాజశేఖర రెడ్డి హయాం నుంచి వైఎస్ జగన్ పాలన వరకు ఆ కుటుంబానికి అత్యంత విశ్వసనీయుడిగా పేరొందిన విజయసాయి రెడ్డి, ఇప్పుడు అదే కుటుంబానికి రాజకీయ ప్రత్యర్థిగా మారడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. జగన్‌తో కలిసి జైలు గోడల మధ్య కష్టాలు పంచుకున్న 'నంబర్ 2' నేత, ఇప్పుడు జగన్ పాలనపై బహిరంగ విమర్శలకు దిగడం చర్చనీయాంశమైంది. పార్టీ, రాజ్యసభ పదవులకు రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి, తనను పక్కన పెట్టడానికి జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణమని నేరుగా ఆరోపిస్తున్నారు. సజ్జల రామకృష్ణా రెడ్డి వంటి నేతల ప్రాబల్యం పెరిగిన తర్వాత తన ప్రాధాన్యం తగ్గిందని, మూడున్నరేళ్లుగా అవమానాలు భరించానని ఆయన వాపోతున్నారు. రూ.3,500 కోట్ల లిక్కర్ స్కామ్ ఆరోపణలు, ఈడీ విచారణలు ఈ విభేదాలకు మరింత ఆజ్యం పోశాయి. ఒకవైపు తన పాత్ర లేదని చెప్పడం, మరోవైపు జగన్‌కు తెలియకుండా ఏమీ జరగలేదని సూచించే వ్యాఖ్యలు ఆయన వ్యూహాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇప్పటికే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్న విజయసాయి రెడ్డి, ఇప్పుడు జూన్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రకు సిద్ధమవడం కీలక మలుపుగా మారింది. ఈ యాత్ర ద్వారా తనపై ఉన్న ఆరోపణలను ప్రజల ముందు ఖండించడంతో పాటు, తన రాజకీయ బలాన్ని పరీక్షించుకోవాలని ఆయన భావిస్తున్నారు. పాదయాత్ర అనంతరం బీజేపీలో చేరతారా? లేక కొత్త రాజకీయ వేదిక ఏర్పాటు చేస్తారా? అన్న ప్రశ్నలు హాట్ టాపిక్‌గా మారాయి. "కోటరీని వదిలించుకోకపోతే జగన్‌కు భవిష్యత్తు లేదు" అనే విజయసాయి హెచ్చరిక వైసీపీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది. పాదయాత్ర తర్వాత ఏపీ రాజకీయాల దిశ ఎటు తిరుగుతుందో చూడాల్సిందే.

# అమరావతిలో గణతంత్ర గర్జన



(మొదటి పేజి (తరువాయి)

అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్?లో పాల్గొన్న 11 ప్రత్యేక దళాలు క్రమశిక్షణతో కదం తొక్కగా, పోలీసులు మరియు ఎన్సీసీ క్యాడెట్ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను, సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధిని చాటిచెప్పేలా 22 వివిధ శాఖల శకటాలను ప్రదర్శించారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, మరియు విద్యా-వైద్య రంగాల్లో మార్పులను ఈ శకటాలు ప్రతిబింబించాయి. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, నారాయణ తదితర కీలక నేతలు హాజరై వేడుకలను వీక్షించారు. రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులు, మహిళలు ఈ వేడుకలను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తమ భూమిలో రాజధాని వైభవాన్ని కళ్లారా చూడటంతో వారిలో భావోద్వేగం కనిపించింది. విద్యార్థుల కేరింతలతో మైదానం మార్మోగింది. గత కొన్నేళ్లుగా అనిశ్చితిలో ఉన్న అమరావతిలో అధికారికంగా గణతంత్ర వేడుకలు నిర్వహించడం ద్వారా, ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయి రాజధాని నిర్మాణానికి తమ నిబద్ధతను చాటుకుంది. "అమరావతియే ఏపీ రాజధాని" అనే స్పష్టమైన సందేశాన్ని ఈ వేదిక ద్వారా ప్రజలకు, పెట్టుబడిదారులకు పంపినట్లయ్యింది...

# మేడారాన్ని సందర్శించిన మావోరి తెగ

## గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన

## కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



**ములుగు (తెలుగోడు) జనవరి 26 :**

ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన 'హాకా' నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ?న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క?సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# రెడ్ బుక్ బెదిరింపులకు భయపడేది లేదు

## కూటమి అరాచకాలకు ప్రజలే తగిన సమాధానం చెప్తారు..

## మాజీ మంత్రి అంబటి రాంబాబు..



**ఇబ్రహీం పట్నం (తెలుగోడు) జనవరి 26 :**

రెడ్‌బుక్ పేరుతో మంత్రి నారా లోకేష్ చేస్తున్న బెదిరింపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కూటమి ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్‌ను అక్రమంగా 83 రోజుల పాటు జైల్లో ఉంచి ముఖ్యమంత్రి చంద్రబాబు తన వ్యక్తిగత కక్షను తీర్చుకున్నారని అంబటి ఆరోపించారు. అన్యాయంగా జైల్లో ఉంచడం వల్ల ప్రజల్లో జోగి రమేష్‌పై మరింత ఆదరణ పెరిగిందన్నారు. రాజకీయ కక్ష సాధించేందుకే ప్రభుత్వం పోలీసులను పావుల్లా వాడుకుంటోందని, వైఎస్సార్సీపీలో క్రియాశీలకంగా ఉన్న వారందరిపై కేసులు బనాయించి జైళ్లకు పంపుతోందని విమర్శించారు. ఇవన్నీ ఒక పథకం ప్రకారమే జరుగుతున్నాయని తెలిపారు. చంద్రబాబు ఎంతగా వేధింపులకు పాల్పడితే వైఎస్సార్సీపీ నేతలు అంతే పట్టుదలతో పార్టీ బలోపేతానికి సిద్ధపడతారని అంబటి అన్నారు. ప్రజలంతా మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారన్న విషయాన్ని చంద్రబాబే పరోక్షంగా అంగీకరించారని చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకే కూటమి ప్రభుత్వం అరెస్టుల రాజకీయానికి తెరలేపిందని అంబటి ఆరోపించారు. చంద్రబాబు, లోకేష్ ల రాజకీయ పోకడే వారి పతనానికి నాందిగా మారుతుందని హెచ్చరించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెంట నడిచిన నాయకులు రెడ్‌బుక్ పేరుతో చేసే బెదిరింపులకు భయపడరని స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు రాజకీయాలు చేశారని, లడ్డూ కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారం చేశారని అంబటి మండిపడ్డారు. తిరుమలలో లడ్డూ తయారీకి దశలవారీగా నెయ్యి పరీక్షలు జరుగుతాయన్న విషయం చంద్రబాబుకు తెలియదా... అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో చేసిన తప్పును దేవుడు కూడా క్షమించడని వ్యాఖ్యానించారు. దివంగత నేత ఎన్టీఆర్ ను మోసం చేసిన చంద్రబాబుకు ఆయన విగ్రహం పెట్టే అర్హత లేదని ఘాటుగా విమర్శించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, వైఎస్సార్సీపీ నేతలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు భవిష్యత్తులో తప్పక సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు.

# టెక్నాలజీతో వేగవంతమైన పాలన

(మొదటి పేజి (తరువాయి)

సమగ్రంగా విశ్లేషించి, ఎక్కడ లోపాలు ఉన్నాయో గుర్తించి వెంటనే సరిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టెక్నాలజీని వినియోగించి ముందస్తు నిర్ణయాలు తీసుకుంటే సమస్యలు తీవ్రరూపం దాల్చకముందే పరిష్కరించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పాలనను ప్రజల వేలికొనలపైకి తీసుకొచ్చిన 'మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్' అద్భుత ఫలితాలను ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటివరకు 1.43 కోట్ల మంది పౌరులు వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందగా, ప్రస్తుతం ఈ ప్లాట్ ఫారమ్ ద్వారా 878 రకాల సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల నుంచి మున్సిపల్ పన్నుల చెల్లింపు వరకు అన్నీ ఒకే వాట్సప్ లో పూర్తవుతున్నాయని వెల్లడించారు. 2026 నాటికి ప్రతి పౌరుడూ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా డిజిటల్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేస్తూ, టెక్నాలజీ ఆధారిత పాలనతో ఆంధ్రప్రదేశ్ ను దేశానికి ఆదర్శంగా నిలపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# వేడుకలు అభినందనీయం

(మొదటి పేజి (తరువాయి)

వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.

# రిపబ్లిక్ డేరోజూ మోసమే

(మొదటి పేజి (తరువాయి)

వెల్లంపల్లి ఆరోపించారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మభ్యపెట్టారని, 23 లక్షల కోట్ల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం అబద్ధాల పరంపరలో మరో ఉదాహరణ అని అన్నారు. 30 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' అమలు చేయలేదని, ఏ రైతు కూడా సంతోషంగా లేదని చెప్పారు. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాల పేరుతో రైతులు, మహిళలను మోసం చేశారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం హయాంలో 'చేయూత' పథకం కింద రూ.18 వేల సహాయం అందించామని గుర్తుచేశారు. పీ4 పథకాన్ని గొప్పగా అమలు చేస్తున్నామంటూ గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని వెల్లంపల్లి ఆరోపించారు. ఐదు లక్షల మంది లబ్ధిదారుల పెన్షన్లు తగ్గించి వృద్ధులు, వితంతువులను మోసం చేశారని అన్నారు. ప్రభుత్వ పెద్దలు ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలో తిరగడమే తప్ప ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదన్నారు. మంత్రి లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు నాశనం అయ్యాయని, అమరావతి రైతులను చంద్రబాబు దగా చేశారని విమర్శించారు. మందడంలో రైతు రామారావు మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అమరావతిని వాడుకుంటున్నారని, భూములు ఇచ్చిన రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే హోంమంత్రి మౌనం దాల్చారని, జగన్ను విమర్శించడమే ఆయనకు పని అని ఎద్దేవా చేశారు. 2014--19 మధ్య తమ పార్టీ నుంచి 23 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నప్పుడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఏం చేశారని ప్రశ్నించారు.

# 500ల అడుగుల జాతీయ జెండా



**కాకినాడ (తెలుగోడు) జనవరి 26 :**

వివిఎస్ విద్యాసంస్థల్లో విద్యార్థులు 500 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన 500 అడుగుల జాతీయ జెండా మండలంలో చూపరులందరినీ ఆకట్టుకుంది. భారీగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను వాకతిప్ప, కుతుకుడు మిల్లి, కొత్తపల్లి గ్రామం నుండి ఉప్పాడ రింగ్ రోడ్డు మీదగా ర్యాలీగా వెళ్లి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండాను తిలకించేందుకు అనేకమంది ప్రజలు చూసి ఆనంద వ్యక్తం చేశారు. చీపురి వెంకటరమణ అనే టైలర్ వారం రోజులపాటు రాత్రి పగలు శ్రమించి ఈ జెండాను తయారు చేసినట్లు తెలిపారు. భారీ స్థాయిలో జాతీయ జెండాను ఏర్పాటు చేసినందుకు వీవీఎస్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ అనిశెట్టి కఅష్ణారెడ్డి విద్యార్థులను అభినందించారు.

## పద్మ అవార్డు ఘనత

# నన్ను ఆదరించిన ప్రేక్షకులదే

## నటకిరీటి రాజేంద్రప్రసాద్

**హైదరాబాద్ (తెలుగోడు) జనవరి 26 :**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం పద్మ అవార్డు గ్రహీతల పేర్లు విడుదల చేయగా నటకిరీటి రాజేంద్రప్రసాద్ కి పద్మ శ్రీ లభించింది. తనకు పద్మశ్రీ అవార్డు రావడంతో రాజేంద్రప్రసాద్ స్పందించారు. నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్ళందరికీ నమస్కారం. ఈ రోజు నా జీవితంలో ఎంతో సంతోషకరమైన రోజు. భారత ప్రభుత్వం నాకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది అని తెలిసినప్పటినుండి నా కళ్ళు ఆనందంతో నిండిపోయాయి. ఒక నటుడిని గుర్తించి ఇంతటి గొప్ప గౌరవాన్ని అందించిన భారత ప్రభుత్వానికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అలాగే నా పేరుని ఈ పురస్కారానికి సిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పెద్దలందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. కానీ నిజం చెప్పాలంటే అవార్డు నాది కాదు, మీది. 48 ఏళ్లుగా నన్ను ఒక నటుడి గానే కాకుండా, మీ ఇంట్లో ఒక మనిషిగా, మీలో ఒకటిగా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. నేను నవ్వించిన, ఏడిపించిన, మా రాజేంద్రప్రసాద్ అని మీరు చూపించిన ఆప్యాయత నాకు దక్కిన నిజమైన అదృష్టం. ఆ ప్రేమే ఈరోజు నన్ను ఇక్కడ వరకు నడిపించింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నన్ను సొంత బిడ్డ లాగా ఆదరించారు. మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేను. నాతోపాటు ఈ ఏడాది పద్మ పురస్కారాలను అందుకుంటున్న దేశంలోని మహానుభావులు అందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ ఆశీస్సులు ఎప్పుడూ నామీద ఇలాగే ఉండాలి. బ్రతికున్నంత వరకు సర్వదా, మీ రాజేంద్రప్రసాద్.' అని పేర్కొన్నారు.

# 20 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరిక

## అమరాపురం వైసిపి కంచుకోటకు బీటలు..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 26 :**
అమరాపురం గ్రామానికి చెందిన వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు సాదత్తు, సాహిద్, అబ్దుల్, ఖాసిం, సిద్ధిక్ మహమ్మద్ , జిలాన్ ,సుభాని , దాదు, నూర్ ఇర్ఫాన్‌తో పాటు 20 కుటుంబాలు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరాయి. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు రత్నమ్మ నరసింహమూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మడకశిర నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్ సమక్షంలో వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోలి పసుపు కండువా కప్పుకున్నారు.


టిడిపిలో చేరిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు


టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ గ్రామంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా నాయకులందరూ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేశారని ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేకంగా షాది మహల్ ఏర్పాటు హిమాములు , మౌజులకు, గౌరవ వేతనం వంటి అనేక కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంలో ప్రవేశ పెట్టారని మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, తాలూకా బీసీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, మైనార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ దాదు, మాజీ తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్, నాయకులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న
ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వీరభద్రప్ప

## సడ్లపల్లిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 26 :**
హిందూపురం శ్రీ బాలాజీ జూనియర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంలో భాగంగా నాలుగవ రోజు సడ్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం, పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ. వీరభద్రప్ప వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ భాస్కర్ మమత, కార్తికేయ, విమల సంతోషిని తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఆపద మిత్ర వలంటీర్లు

## ఆపద మిత్ర వలంటీర్లకు ప్రత్యేక కార్యక్రమం

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లాలోని ఆపద మిత్ర వాలంటీర్లకు కేంద్ర యూనియన్ మంత్రి చే ఆన్లైన్ ద్వారా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారని రొళ్ళ మండలానికి చెందిన యువ ఆపదమిత్ర ఇన్ స్ట్రక్టర్ పరమేష్, ఆపదమిత్ర వాలంటీర్ మంజునాథ్ తెలిపారు.

## శాన్వి పాఠశాలలో ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
స్థానిక శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి శ్రీధర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకుల త్యాగాలను గణతంత్ర దినోత్సవం గురించి, క్లుప్తసందేశాన్ని విద్యార్థులకు అందించారు. దేశభక్తిని బాల్యం నుండే అలవర్చుకోవడంతోపాటు, పాఠశాలకు అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.అనంతరం విద్యార్థుల ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె. చిత్తయ్య కరస్పాండెంట్ పి.రూప, పరిపాలన అధికారినాగరాజు, ప్రధానోపాధ్యాయులు మహేష్ అధ్యాపక బృందం, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓ శ్రీధర్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం
మాట్లాడుతున్న పాఠశాల డైరెక్టర్ చిత్తయ్య

## సత్యసాయి వాటర్ ప్లాంట్ ఉద్యోగి అదృశ్యం

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 26 :**
బత్తలపల్లిలో మన్నీల సతీష్ కుమార్ అదృశ్యమైన ఘటనపై అతని భార్య మన్నీల లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల... మన్నీల సతీష్ కుమార్ గత 28 సంవత్సరాలుగా శ్రీ సత్యసాయి వాటర్ ప్లాంట్ నందు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఈ నెల 24వ తేదీ శనివారం ఉదయం విధులకు వెళ్లిన ఆయన, సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తోటి ఉద్యోగి ద్విచక్ర వాహనంపై బత్తలపల్లి తాడపత్రి బస్టాండ్ సర్కిల్ వద్ద దిగారు.అనంతరం కుమారుడు ఫోన్ చేయగా, మరో 20 నిమిషాల్లో ఇంటికి వస్తానని చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే రాత్రి 7 గంటల నుంచి ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బంధువులు, పరిసర గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో సోమవారం భార్య లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు.


మన్నీల సతీష్ కుమార్

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**నల్లమాడ (తెలుగోడు), జనవరి 26 :**
నల్లమాడలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలను జాతీయ జెండాలు, పూల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేయగా, ఉదయం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. నల్లమాడ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగాల్లో ఒకటని పేర్కొన్నారు. దేశ పౌరులకు సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పిస్తూ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను బలోపేతం చేసినదే భారత రాజ్యాంగమని అన్నారు.


నల్లమాడ తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


నల్లమాడ తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు చేసిన అపార త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తిని మరింత పెంపొందించే పర్వదినమని, రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రభుత్వ విధులను ప్రజాహితానికి అనుగుణంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే విధంగా, పౌరులు కూడా చట్టాలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## విద్యుత్ తీగలపై పడ్డ చెట్టు

### నేలకొరిగిన విద్యుత్ స్తంభం

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
మండల పరిధిలోని బీజీ హళ్లి గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీరామప్ప వక్క తోట సమీపంలో సోమవారం సాయంత్రం 11కేవీ విద్యుత్ తీగల పై చెట్టు పడడంతో విద్యుత్ స్థంభం నేలకోరిగింది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది.


నేలకొరిగిన విద్యుత్ స్తంభం

# మురళి పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
స్థానిక మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పథకవిష్కరణ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు పురవీధుల్లో జాతీయ నాయకుల ఫోటోలను ర్యాలీగా వెళ్లి బస్ స్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ జి సన్నతిమప్ప అధ్యక్షత వహించారు. ప్రారంభంలో విద్యార్థుల చేసిన ప్రసంగాలు బాగా ఆకట్టుకొన్నాయి. ఈసందర్భంగా ముఖ్య అతిథులు జి సన్నతిమ్మప్ప విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఇదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలో ఎంతో మంది ఉన్నారని కావున ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా రాబోవు రోజుల్లో మంచి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఏపీఐఎస్సీ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. మండల టిడిపి అధ్యక్షులు ఈరన్న గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత ను విద్యార్థులకు తెలియజేశారు. మండల విద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ పూర్వం బ్రిటిష్ వారు ఏ విధంగా మన దేశాన్ని ఆక్రమించుకున్నారు. స్వాతంత్రం ఏ విధంగా వచ్చింది తరువాత గణతంత్రం ఏ విధంగా వచ్చింది అనే విషయాలను క్లుప్తంగా వివరించారు. పాఠశాల ఏవో ఆనంద్ గణతంత్ర రాజ్యం అంటే ఏమిటి ఏ విధంగా గణతంత్రం మన దేశానికి వచ్చిందనే విషయాన్ని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలకు ఇప్పటి నుంచే సమయం పాలన ను పాటించి మంచి ఫలితాలను పాఠశాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ జి సన్నతిమ్మప్ప, మండల టిడిపి సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ గురుమూర్తి, ఏపీఐఐసి అధ్యక్షులు రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు ఈరన్న, టిడిపి సింగల్ విండో డైరెక్టర్ భరత్, మండల టిడిపి నాయకులు వెంకటేష్, బిలియన్న, పాఠశాల ఏవో యోగానంద, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి పాత్రికేయులు తిమ్మరాజు రామాంజనేయ నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ సన్న తిమ్మప్ప


సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి. పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం


ఎంపీడీవో కార్యాలయంలో పతాకావిస్కరణ చేస్తున్న
ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఎంపీడీవో నరసింహనాయుడు, సిబ్బంది

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 26 :**
మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా శాఖలకు సంబందించిన అధికారులు తమ కార్యాలయాల ఎదుట పతాకావిష్కరణ చేసి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. వివిధ సాంస్కృతిక కార్యాక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణలత జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఎంపీడీఓ నరసింహనాయుడు, స్వాతంత్ర్యసమరయోధుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి, జెండాను ఎగురవేశారు. పశు వైద్యశాలలో ఏడీ శ్రీనివాసులు జెండాను ఎగురవేశారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో ఓబిరెడ్డి,పోలీసు స్టేషన్లో ఎస్ఐ సోమశేఖర్ పతాకావిష్కరణ చేశారు. భారతి మండల సమాఖ్యలో ఏపీఎం హరిప్రసాద్ జెండా ఎగురవేశారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలు, కార్యాలయాల్లో జెండాలు ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.ఆయా గ్రామాల్లో విద్యార్థులతో దేశ నాయకుల వేశదారణతో ఆకట్టుకున్నారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచులు. కార్యదర్శులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో పతాకావిష్కరణ

### ఎం ఇ ఓ శ్రీధర్ ..

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కేజీబీవీ విద్యాలయం, మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాల, శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాల గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. మండలవిద్యాశాఖ అధికారి. శాన్వి పాఠశాల ఎస్ ఎన్. శ్రీధర్ జెండా వందనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాశాఖ అధికారి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. జనవరి 26 2026న భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొన్నారు.ఇది భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక రోజని భారత రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందన్నారు. తర్వాత 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగింది. అనంతరం 1950 జనవరి 26 తేదీన అమల్లోకి వచ్చినది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించిన ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం. ఇది ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక సామ్యవాద దేశంగా భారతదేశాన్ని నిర్దేశిస్తుంది అని తెలియజేయడం జరిగింది.భారత రాజ్యాంగం పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, మరియు సమానత్వాన్ని కల్పిస్తూ దేశ ఉక్కుకవచంగా నిలుస్తుంది అని ఇది దేశ సర్వోన్నత చట్టం అని వివరించడం జరిగింది. కాబట్టి భారత పౌరులమైన మనమందరం ఈరోజు ఇంత సుఖంగా హాయిగా జీవిస్తున్నాము అంటే ఆనాటి గొప్ప మహానాయకుల కృషి ఫలితమే ఈనాటి మధురమైన ఫలాలను అనుభవిస్తున్నాము అని తెలియజేసారు. కాబట్టి దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఎందరో మహానుభావులు కృషి ఫలితమే మనం ప్రపంచంలోని అత్యున్నత స్థాయికి చేరుకుంటున్నామని తెలియజేసారు.


శాన్వి పాఠశాలలో పతాకావిస్కరణ చేస్తున్న ఎంఈఓ శ్రీధర్


విశేష అలకరణలో ఖాసీం స్వామి మఖాన్

## అంబరాన్నంటిన ఖాశీంస్వామి గంధం ఉత్సవాలు

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 26 :**
మండల కేంద్రమైన బత్తలపల్లిలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వారం రోజులు పాటు నిర్వహిస్తున్న ఇమామ్ కాశీం గంధం ఉత్సవాలలో భాగంగా సోమవారం అంబరాన్ని అంటాయి. హాజరత్ ఏ హిమాం ఖాశిం ట్రస్ట్ ఛైర్మన్, నిర్వహకులు మక్తుం ఖాశీంవలి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఖాసింవలి స్వగృహం నుంచి 200 మంది ముస్లీంలు పక్కీర్లు డక్కీలు వాయిస్తూ, 50 మంది బళ్లారి నుంచి వచ్చిన డ్రమ్స్ కళాకారులు డ్రమ్స్ కొడుతూ, గుర్రాల మీద స్వారీ చేసుకుంటు గంధం చల్లుకుంటూ వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఫక్కీర్లు వివిధ ప్రదర్శనలతో ఉత్సవాలను అంబరాన్ని అంటాయి. ఎట్టకేలకు ఖాశీంస్వామి మఖాన్ను చేరుకుని గందంను అందజేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఉత్సవాలను తిలకించారు. బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జక్కంపూడి సత్యనారాయణ, జక్కంపూడి పురుషోత్తంచౌదరి, జక్కంపూడి వెంకటేశ్వరచౌదరి, నలజాల తిరుపాలుతో పాటు మక్తుం కుటుంబ సభ్యులు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


గంధం ఉత్సవాల్లో పకీర్లతో ఊరేగింపుగా వెళ్తున్న దృశ్యం



తహసీల్దార్ ఆఫీసు వద్ద జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ గీతా ప్రియదర్శిని, మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీవో ప్రభావతి దేవి, సొసైటీ ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న సీఈవో మురళీధర్ రెడ్డి, జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎస్ఐ నిరంజన్ రెడ్డి

# కన్నుల పండువగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## వెల్లివిరిసిన దేశభక్తి భావం

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 26 :**
భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక దినోత్సవాన్ని స్మరించుకుంటూ పెద్దకడబూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన జాతీయ జెండాలు రెపరెపలాడుతూ దేశభక్తి భావాన్ని ప్రతిబింబించాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ సచివాలయాలు, సహకార సంఘాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు పండుగ వాతావరణంతో శోభిల్లాయి. పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గీతా ప్రియదర్శిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై నిరంజన్ రెడ్డి పతాకావిష్కరణ చేసి, దేశ రక్షణలో పోలీసుల పాత్రను వివరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రభావతి దేవి, జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక పాఠశాల (మెయిన్) టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్, రేయిన్?బో ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ, ఏపీ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ ఆర్పీ రాఘవేంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, బాలికల విద్యే సమాజ ప్రగతికి మూలమని పేర్కొన్నారు. గ్రామ సచివాలయం--1 వద్ద గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, సహకార సొసైటీ ఆవరణలో ఛైర్మన్ తలారి మీ సేవ ఆంజనేయులు, సీఈవో మురళీధర్ రెడ్డి, ఎమ్మార్సీ భవనం వద్ద ఎంఈవో--1 ఉస్మాన్ బాషా, అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు, సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, నాయకులు చంద్ర, దస్తగిరి, సీఎస్ఐ చర్చి ఆవరణలో పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఆవరణలో ఫాదర్ రాజేంద్ర రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నతుంబళం సొసైటీ ఆవరణలో ఛైర్మన్ కందనాతి నరసప్ప, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, కంబదహాల్ గ్రామంలో సర్పంచ్ దస్తగిరి, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, బసలదొడ్డిలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, వైసీపీ నాయకులు శివరాం, గవిగట్టులో గ్రామ సర్పంచ్ నాగరాజు, బాపులదొడ్డిలో టీడీపీ నాయకులు నర్సిరెడ్డి, వైసీపీ నాయకులు మహదేవ, పీకలబెట్టలో టీడీపీ నాయకులు తోవి ఈరన్న, హనుమంతు, వైసీపీ నాయకులు మూకిరెడ్డి, నౌలేకల్ లో టీడీపీ నాయకులు నరసింహులు, నాగేష్, రాజు, అయ్యప్ప, వైసీపీ నాయకులు హనుమంతు, హనుమాపురంలో గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ, టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, రాజశేఖర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే హెచ్ మురవణిలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, నాయకులు రామలింగ, దుమ్మల శివ, దొడ్డిమేకలలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, రాగిమాన్ దొడ్డిలో వైసీపీ నాయకులు యంకప్ప స్వామి మువ్వన్నెల పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగం పౌరులకు అందించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం, సామాజిక న్యాయంపై వక్తలు వివరించారు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా నిర్వర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులన్న దేశ తొలి ప్రధాని జవహర్?లాల్ నెహ్రూ ఆశయాన్ని విద్యార్థులు సార్థకం చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, దేశభక్తి, సమాజ సేవతోనే భారతదేశం మరింత ప్రగతి సాధిస్తుందని పేర్కొంటూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సొసైటీ డైరెక్టర్ హనుమేష్, ఎంపీడీవో ప్రభావతి దేవి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఏపీఓ చంద్రశేఖర్, ఆర్ఐ జెర్మియా, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి, శ్రీ వెంకట సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శేఖర్, బాల వికాస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హనుమాపురంలో జెండాను ఆవిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ. జాలవాడిలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న నాయకులు



దొడ్డిమేకలలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సర్పంచ్ చంద్రశేఖర్. రేయిన్ బో ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ. పీకలబెట్టలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్న దృశ్యం



జెడ్పీ పాఠశాలలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న దృశ్యం, రాగిమాన్ దొడ్డిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్న దృశ్యం, కేజీబీవీలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్, బసలదొడ్డిలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన నాయకులు



అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన గణతంత్ర వేడుకలలో మాట్లాడుతున్న టీడీపీ నేత కోడిగుడ్ల ఏసేపు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జై భీమ్ ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు . కంబదహాల్ లో జాతీయ నాయకులకు నివాళులర్పిస్తున్న దృశ్యం. బాపులదొడ్డిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కోసిగి (తెలుగోడు), జనవరి 26 :**
మండల కేంద్రమైన కోసిగి తోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మహబూబ్ భాష ఆధ్వర్యంలో ఎంపిపి లవకుశ ఈరన్న జెండాను ఆవిష్కరించగా ఈ కార్యక్రమంకు వైసీపీ ఇంచార్జ్ మురళీమోహన్ రెడ్డి వైసీపీ నాయకులు హాజరైయ్యారు. అలాగే కోసిగి పంచాయతీ కార్యాలయంలో నాయకుడు మణిక్యరాజు, రాజేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ కుమారి అయ్యమ్మ జెండాను ఆవిష్కరించగా టీడీపీ నాయకులు పాల్గొన్నారు..కేజిబివి స్కూల్లో ను, వెలుగు కార్యాలయంలో ను, ఎంఇఓ ఆఫీస్ లోను తహశీల్దార్ కార్యాలయం లోను సంబంధించిన అధికారులు జెండాను ఆవిష్కరించారు. అలాగే ఆర్లబండ సొసైటీ లో చైర్మన్ అయ్యన్న జెండాను ఆవిష్కరించగా టీడీపీ నాయకులు హాజరైయ్యారు. చౌడేశ్వరి స్కూల్లో కరస్పాండెంట్ డీసీ నారాయణ ,శ్రీ చైతన్యలో ప్రిన్సిపాల్ దొర, లక్షమన్న లు, హేమా శ్రీ స్కూల్లో ప్రిన్సిపాల్ రాజేష్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ రామన్న ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ భార్గవరెడ్డి లు జెండాను ఆవిష్కరించారు. కోసిగిలోని అన్ని పాఠశాలలు, మండలంలోని అన్ని హైస్కూల్లో సంబంధిత హెచ్ ఎమ్ లు జెండాను ఆవిష్కరించారు. అన్ని కార్యాలయంల్లోనూ, విద్యా సంస్థల్లోనూ మహాత్మాగాంధీ, బాబా సాహెబ్ అంబెడ్కర్ చిత్రపటాలు ఉంచి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి 77 వ గణతంత్ర దినోత్సవం గురించి తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించి గేమ్స్ లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కోసిగి తోపాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు పండుగలా జరిగాయి.





జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ అయ్యమ్మ

## ఎస్ఐ నిరంజన్ రెడ్డికి వైసీపీ నేతల అభినందనలు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 26 :**
పెద్దకడబూరు మండల పోలీస్ స్టేషన్ రాష్ట్రస్థాయి అత్యుత్తమ అవార్డును సొంతం చేసుకున్న సందర్భంగా, గణతంత్ర దినోత్సవం రోజున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్?ను సందర్శించి ఎస్ఐ నిరంజన్ రెడ్డిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, పార్టీ నాయకులు రామలింగారెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, ముక్కరన్న, బొగ్గుల అర్లప్ప, బారుసబ్బు అనిల్ తదితరులు ఎస్ఐ నిరంజన్ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికలో రాష్ట్రంలోని అత్యుత్తమ పోలీస్ స్టేషన్ అవార్డు పెద్దకడబూరు పోలీస్ స్టేషన్?కు దక్కడం గర్వకారణమని పేర్కొంటూ, ఎస్ఐ నిరంజన్ రెడ్డి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా మెమొంటోను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్ఐ నిరంజన్ రెడ్డిని సత్కరిస్తున్న వైసీపీ నాయకులు



ఎస్ఐ నిరంజన్ రెడ్డికి మెమొంటో అందజేస్తున్న వైసీపీ నేతలు

## ఉపాధి పని ప్రదేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 26 :**
పెద్దకడబూరు గ్రామ శివారుల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల ప్రదేశంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ మేట్ తలారి అంజీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉపాధి కూలీలు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ తలారి అంజీ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి అందాయని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూలీలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, మేట్లు పాల్గొన్నారు.



ఉపాధి పని ప్రదేశంలోనే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న కూలీలు



జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సిఐ .మంజునాథ్

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

**కోసిగి (తెలుగోడు), జనవరి 26 :**
కోసిగి మండలం వ్యవసాయ అధికారిగా భాద్యతలు చేపట్టినప్పటి నుండి రైతులకు ఉత్తమ సేవాలందిస్తూ రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్న వ్యవసాయ అధికారివరప్రసాద్, కోసిగి సీఐ మంజునాథుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఉత్తమ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఉన్నతాధికారులు ప్రశంసా పత్రం అందజేయడం ఎంతో గర్వకారణంగా ఉందని, అందరి సహకారం వల్లే ఈ దినం ఉన్నతాధికారుల చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ దే స్ఫూర్తిగా తీసుకుని మండలంలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఇంకా మంచి సేవలు అందిస్తాన్నారు.



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న ఏఓ వరప్రసాద్



సిఐ నగేష్ బాబుకు మెడల్ అందిస్తున్న కలెక్టర్

## సేవా పత్రం అందుకున్న సిఐ నగేష్ బాబు

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 26 :**
77వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా కడప పెరేడ్ ఆవరణంలో సీఐ నగేష్ బాబు కలెక్టర్, ఎస్,పి చేతుల మీదుగా ఉత్తం సేవ పత్రాన్ని అందుకున్నారు. అలాగే, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, కొండాపురం సిఐ, రాజా, కానిస్టేబుల్ నాగేంద్ర, నియోజకవర్గంలోమరి కొంతమంది, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, జిల్లా ఉన్నత అధికారులతో ప్రశంస సేవా పత్రాలుఅందుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

## కడపలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్స వేడుకలు

డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 26 :**
77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్?లో సోమవారం నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, జిల్లా ఎస్పీ సల్కే నచికేత్ విశ్వనాథ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వివిధ త్రివిధ దళాల ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి , పలువురు జిల్లా ఉన్నతాధికారులు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

## టిడిపి సీనియర్ నేత మృతికి నివాళులు

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ..

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 26 :**
మండలంలోని పంద్యాల మడుగు పంచాయతీ ఎస్ గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు తండ్రి,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గంట్లప్ప గౌడు అన్న వేమన్న గౌడు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. సోమవారం సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కూటమి నేతలతో కలిసి అయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేమన్న గౌడు మృతితో పార్టీకి తీరనిలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, రెస్కొ వైస్ చైర్మన్ విశ్వనాథ్,రెస్కొ డైరెక్టర్ విజయ్, నేతలు చంద్రశేఖర్ రెడ్డి, నాగభూషణం, బాలరాజు, సుబ్రి, ఆదిల్,శుభాష్, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.



వేమన్న గౌడు భౌతికకాయానికి నివాళులు అర్పిస్తూన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ రజనీకుమార్ ..

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 26 :**
స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రజనీకుమార్ తెలిపారు. ఐదవ తరగతిలో 80 సీట్లు, జూనియర్ ఇంటర్ ఎంపీసీ 40, బైపిసి 40, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగులు సీట్లను అర్హులైన విద్యార్థులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో గురుకుల పాఠశాలను మెగా ఇంజనీరింగ్ సంస్థ వారు విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు పూనుకున్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు, విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలన్నారు

# దువ్వూరు మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### ప్రభుత్వ కార్యాలయాల్లో మిన్నంటిన సంబరాలు.. తహసీల్దార్ సంజీవరెడ్డి.. ఎంపీడీవో సుబ్బారెడ్డి..

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 26 :**
దువ్వూరు మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

అధికారుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ధనుంజయుడు, ప్రాథమిక సహకార సొసైటీ వద్ద చైర్మన్ పోలు



జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు



జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు

రామమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దండు చెన్నారాయుడు,వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అమర్నాథ్ రెడ్డి, పతాకావిష్కరణ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సురేష్ బాబు, ఎంఈఓ కార్యాలయం, మరియు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మరియు ఎంపీడీవోలు మాట్లాడుతూ, జనవరి 26 ప్రతి భారతీయుడు గర్వించదగ్గ రోజని కొనియాడారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి దేశంలో ప్రజాస్వామ్య విలువలు బలపడ్డాయని తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి హక్కులను కల్పించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ విధులు నిర్వర్తించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, రెవెన్యూ సిబ్బంది, ఏఈఓ రామ్ చరణ్, యంపిపి జయచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి దువ్వూరు మండల అధ్యక్షుడిగా బోరెడ్డి వెంకటరమణారెడ్డి

**దువ్వూరు (తెలుగోడు), జనవరి 26 :**
దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బోరెడ్డి వెంకటరమణారెడ్డి వరుసగా రెండోసారి నియమితులయ్యారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు వెంకటరమణారెడ్డి పనితీరుపై నమ్మకంతో ఈ బాధ్యతలను మరోసారి ఆయనకే అప్పగించారు. ఈ సందర్భంగా బోరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్షునిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు



బోరెడ్డి వెంకటరమణారెడ్డికి సన్మానం చేస్తున్న నాయకులు కార్యకర్తలు



బోరెడ్డి వెంకటరమణారెడ్డికి సన్మానం చేస్తున్న నాయకులు కార్యకర్తలు

సహకరించిన మండల టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు, నాయకులకు నిత్యం అందుబాటులో ఉంటూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, పార్టీ కేడర్?ను సమన్వయం చేయడంలోనూ ముందుంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తెలుగు వెలుగులకు 'పద్మ' పురస్కారాల గౌరవం

### డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 26 :**
?2026 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో తెలుగు రాష్ట్రాల నుండి ఎంపికైన ప్రముఖులకు అభినందనలు తెలియజేయడం నాకు ఎంతో సంతోషాన్ని స్తోందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ మంచూరు నూతన నివాసం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఓ ప్రకటనలో తెలియజేశారు. ?పద్మభూషణ్: ప్రముఖ క్యాన్సర్ వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు కి, పద్మశ్రీ గ్రహీతలు: సినీ నటులు గద్దె బాబూ రాజేంద్ర ప్రసాద్ , మాగంటి మురళీ మోహన్ , వైద్య రంగం నుంచి డా. పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి , డా. గూడూరు వెంకట్రావు . ?సైన్స్ ఛ ఇంజనీరింగ్ విభాగంలో కృష్ణమూర్తి



బాల సుబ్రహ్మణియన్, డా. కుమారస్వామి తంగరాజ్, గద్దమనుగు చంద్రమౌళి, కళా రంగం నుండి గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ , నృత్యకారిణి దీపికారెడ్డి సాహిత్య విభాగంలో వెంపటి కుటుంబ శాస్త్రి . విద్యారంగం నుంచి యూజీసీ మాజీ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్ తమదైన రంగాల్లో విశిష్ట సేవలు అందించి, తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ఈ స్ఫూర్తిప్రదాతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

# విద్యుదాఘాతానికి ఇద్దరి మృతి

### ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షలు.. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 50 వేలు.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తీవ్ర దిగ్భ్రాంతి..

**ఉదయగిరి/వరికుంటపాడు (తెలుగోడు), జనవరి 26 :**
వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల పంచాయతీ పరిధిలోని బోనీగిరావులపాడు గ్రామంలో విద్యుదాఘాతానికి గురై ఎస్టీ కాలనీకి చెందిన మేకల గణేష్, తలపల రమేష్ అక్కడికక్కడే మృతి చెందారు. పొలం యజమానులు పశువులు, జంతువుల నుండి రక్షణ కోసం కంది చేను చుట్టూ సోలార్ విద్యుత్ తీగలు అమర్చగా, పొలం వెంబడి దారి ఉండటంతో బైక్పై వెళ్తున్న సమయంలో గాడిలో పడి బైక్ అదుపు తప్పి పడిపోవడంతో విద్యుత్ తీగ తగిలి ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బైక్ కూడా పూర్తిగా దగ్ధమైంది. ఈ దుర్ఘటన గురించి సంబంధిత విద్యుత్ శాఖ, మరియు పోలీస్ శాఖ వారిని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయవలసినదిగా ఎమ్మెల్యే ఆదేశించారు.అనంతరం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్,వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ ఘటన స్థలమును పరిశీలించి, వారి స్వగ్రామానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటన గురించి విద్యుత్ శాఖ



మృతుల కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే కాకర్ల

మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తెలియజేసి ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.అలాగే మృతి చెందిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అండగా ఉంటూ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఒక్కొక్క కుటుంబానికి 50,000 చొప్పున మొత్తం 1,00,000 రూపాయలను అందజేశారు. స్థానిక నాయకులైన కుండ్ల లక్ష్మీ నరసయ్య, మారినేని రామకృష్ణ, పేరం సుధాకర్ రెడ్డి, కొండప నాయుడు, చల్లా నాగయ్య, చల్లా బ్రహ్మయ్య ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి బాధ్యత కుటుంబాలకు ధైర్యం చెబుతూ అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు వారికి అండగా ఉన్నారు.





మృతుల కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జెండా ఎగురవేసిన అధికారులు ప్రజా ప్రతినిధులు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముద్దనూరు (తెలుగోడు), జనవరి 26 :**
మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రభుత్వ కార్యాలలో, పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకగా జరుపుకున్నారు. స్థానిక రెవిన్యూ, మండల అభివృద్ధి, వ్యవసాయ డివిజన్, పోలీస్ స్టేషన్ (యూజీ) కార్యాలయంలో సంబంధిత అధికారులు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. సంబంధిత అధికారులు, కార్యాలయం సిబ్బంది, జాతీయ త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి,వందనం చేసి వారి దేశభక్తిని చాటుకున్నారు. ఈ జెండా వందనంలో సంబంధిత శాఖ సిబ్బంది, పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, ఉన్నారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

## జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్ (తెలుగోడు), జనవరి 26 :**
77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం ఉదయం కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ)కార్యాలయంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బ్యాంక్ సిబ్బంది పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అలాగే స్వాతంత్రం కోసం పోరాడిన వీరుల గురించి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కు గౌరవ వందనం చేశారు. అనంతరం బ్యాంక్ ఉద్యోగులకు స్వీట్లు, చాక్లెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది రాజామణి, ప్రతాప్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ మేనేజర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 26 :**
భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను రామకుప్ప మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కార్యాలయం, ప్రాథమిక ఆసుపత్రిలు, సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో భారత త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతల మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, నేతలు సీతాపతి,రామ్మూర్తి, చిన్న కృష్ణ, చలపతి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు, జయశంకర్,నందా రెడ్డి ,విశ్వనాథ్,మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, రఘు, రామకృష్ణప్ప,చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ రెడ్డి, అవినాష్ రెడ్డి, శంకరాచలం, బాలురాజు, సుబ్రి, ఆదిల్, కృష్ణారెడ్డి, మంజునాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూటమి నేతలు

## రామకుప్పం ఎంపీడీవోకు ఉత్తమ అవార్డు

**రామకుప్పం (తెలుగోడు), జనవరి 26 :**
రామకుప్పం ఎంపీడీవో లక్ష్మీకాంత్ కు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డు లభించింది. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టిన పాలు శుద్ధ, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలు తదితర వాటిని గుర్తించి ఉత్తమ వార్డును అందించారు. దీంతో జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మునిమోహన్ తదితరులు ఉన్నారు.



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నుంచి ఉత్తమ అవార్డు అందుకుంటున్న లక్ష్మీకాంత్



యాడికి ప్రభుత్వ వైద్యశాలలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి. ఎంపీటీవో కార్యాలయం వద్ద జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ. మేజర్ పంచాయితీలో జాతీయ పతాకాని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ఎంపీటీవో శశికళ. ఫోటో రైటప్. పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న సర్పంచ్ పందు అనురాధ. టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్.

# మురిసిన మువ్వన్నెల జాతీయ జెండా

**యాడికి (తెలుగోడు), జనవరి 26:**

యాడికి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో సోమవారం 77 వ మురిసిన మువ్వన్నెల జాతీయ పతాకం రెపరెపలాడింది . యాడికి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు. యాడికి యుపిఎస్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాసులు. .ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ. యాడికి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య అధికారి సాయి సుమంత్ రెడ్డి, యాడికి పంచాయతీ కార్యాలయం లో డిప్యూటీ ఎంపీటీవో శశికళ. అగ్రికల్చర్ ఆఫీసులో ఏవో మహబూబ్ బాషా. ఆయా శాఖ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశమంతా దేశ ప్రజాస్వామ్య 77వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా సోమవారం జరుపుకోనున్నారు. భారతదేశ చరిత్రలో జనవరి 26 ఒక అత్యంత విశిష్టమైన రోజు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో, భారత్ ఒక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించింది. ఈ రోజు భారత ప్రజలకు పరిపూర్ణ స్వయంపాలన హక్కు లభించిన చారిత్రక ఘట్టానికి ప్రతీక. స్వాతంత్ర్యం మనకు స్వేచ్ఛను ఇచ్చినప్పటికీ, ఆ స్వేచ్ఛను మన స్వహస్తాలతో లిఖించి, సక్రమంగా వినియోగించుకునే మార్గదర్శకమే రాజ్యాంగం. డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది. ఇది ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ, గౌరవాన్ని హామీ ఇస్తుంది.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక వేడుకలు నిర్వహించబడతాయి. న్యూఢిల్లీలోని రాజ్ పథ్ (కర్తవ్య పథ్) లో నుండి ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో ఘనంగా జరుపుకుంటూ మా చట్టాలతో మేము నడుస్తున్నా ము అని ప్రతి భారతీయుడు తలెత్తుకొని నిలబడే రోజుగా అభివర్ణించుకుంటాము. మన విజయోత్సవాలు దేశ రాజధాని లో గణతంత్ర దినోత్సవ పరేడ్ భారత సైనిక శక్తిని, రాష్ట్రాల సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతుంది. ఈ రోజు మనకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది. హక్కులతో పాటు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమని. దేశాన్ని ప్రేమించడం అంటే మాటలతో కాదు, చట్టాలను గౌరవించడం, ఐక్యతను కాపాడడం, నిజాయితీగా జీవించడం ద్వారానే సాధ్యమవుతుంది.

వైవిధ్యంలో ఐక్యత

భారతదేశానికి ప్రధాన బలం. భాషలు, మతాలు, సంస్కృతులు వేర్వేరు అయినా మనందరినీ ఒక్కటిగా కట్టిపడేసేది భారత రాజ్యాంగమే. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి భారతీయుడు దేశాభివృద్ధికి తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సంకల్పించాలి. అదే నిజమైన గణతంత్ర దినోత్సవానికి అర్థం. ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితమే గణతంత్ర దినోత్సవం చేసుకుంటున్నామన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగి ఉండటం మనందరికీ గర్వకారణం అన్నారు.

గుణతంత్ర దినోత్సవం సందర్భంగా మన సరిహద్దులలో కాపాడిన సైనికులకు. అన్నం పెద్ద రైతన్నలకు సాంకేతికంగా ముందుకు నడిపిస్తును శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలియజేద్దాం అన్నారు. సమాజ నిర్మాణానికి మనవంతు కృషి చేస్తాం అని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు జై హింద్ తెలుపుతూ జాతీయ గీతాన్ని పాడారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాసులు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు. ఆర్ ఐ కిష్టప్ప. ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ. కాంతమ్మ. సచివాలయ సిబ్బంది యాడికి పంచాయితీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ.సర్పంచ్ పందు అనురాధ. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి. సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, రాయలచెరువు ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అప్పయ్య డాక్టర్ దేవరాజన్, సిబ్బంది యాడికి సర్పంచ్ పందు అనురాధ. తూట్రాళ్లపల్లి లో సర్పంచ్ సజీవ రాయుడు. రాయల చెరువులో సర్పంచ్ తలారి అరుణ. చిక్కేపల్లిలో సర్పంచ్ నాగలక్షమ్మ. కోన ఉప్పలపాడు లో సర్పంచ్ రామలక్ష్మమ్మ. ఉప్పలపాడు నాయకుడు కాంట్రాక్టర్ చవ్వ గోపాల్ రెడ్డి. టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్. రామాంజనేయులు. శ్రీరాములు. డిపిఎంఓ రామచంద్ర. సి హెచ్ ఓ జుబేదా.శోభా కుమారి. మద్దిలేటి ఆయా గ్రామాలలో ఆయా సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు. నాయకులు పాల్గొన్నారు.



యాడికి పోలీస్ స్టేషన్లో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సిఐ శ్రీనివాసులు




తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటిక్ తహసీల్దార్ శ్రీనివాసులు. కోన ఉప్పలపాడు గ్రామంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న నాయకుడు చవ్వ గోపాల్ రెడ్డి



జిల్లా ఉత్తమ సేవా అవార్డును ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా అందుకుంటున్న డీవైఈవో, ఎంఈఓ 1 పాటిల్ మల్లారెడ్డి
జిల్లా ఉత్తమ సేవా అవార్డును జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా అందుకుంటున్న హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున

# ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న ప్రభుత్వ ఉద్యోగులు

**డివైఈవో మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున..**
**కంప్యూటర్ ఆపరేటర్ నిర్మల, విలేజ్ సర్వే రాజు..**
**అభినందించిన మండల అధికారులు..**

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 26:**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో బెళుగుప్ప మండలంలోని వివిధ శాఖలో పనిచేస్తున్న పలువురు ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. గుత్తి డివిజన్ డివైఈవో, ఎంఈఓ 1 పాటిల్ మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, ఎన్ఆర్ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ నిర్మల, గంగవరం విలేజ్ సర్వే రాజు లు ఉత్తమ సేవా అవార్డులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఈ అవార్డులను తీసుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డులు తీసుకున్న అధికారులను తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్సై శివ ఇతర అధికారులు అభినందించారు.



జిల్లా ఉత్తమ సేవా అవార్డును ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా అందుకుంటున్న ఎన్ఆర్ఈజీఎస్ సిఓ నిర్మల, గంగవరం విలేజ్ సర్వేయర్ రాజు

## విజయవాడ మాజీ డీసీపీ సత్యనారాయణరావు కన్నుమూత

**విజయవాడ, జనవరి 26 :**

విజయవాడ మాజీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మునుగోటి సత్యనారాయణరావు (84) అనారోగ్య కారణాలతో సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్?లోని తన నివాసంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న ఆయన, ఆరోగ్య సమస్యల కారణంగా చికిత్స పొందుతూ వస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్యాడర్?కు చెందిన మునుగోటి సత్యనారాయణరావు పోలీస్ శాఖలో డీఎస్పీ స్థాయి నుంచి ఐపీఎస్ హోదా వరకు ఎదిగిన విశిష్ట అధికారి. 1992 సంవత్సరంలో ఐపీఎస్?గా పదోన్నతి పొందిన ఆయన, హైదరాబాద్?లో ఏసీబీ (యాంటీ కరప్షన్ బ్యూరో) జాయింట్ డైరెక్టర్?గా విధులు నిర్వహించి 2002లో పోలీస్ శాఖ నుంచి పదవీ విరమణ చేశారు. తన సుదీర్ఘ సేవా కాలంలో ఆయన కాకినాడ, రాజమండ్రి, గుడివాడ, వరంగల్ ప్రాంతాల్లో డీఎస్పీగా సేవలందించారు. అలాగే చిత్తూరు, కడప, కర్నూల్ జిల్లాల్లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ)గా బాధ్యతలు నిర్వహించారు.



బెళుగుప్ప పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి మంజునాథ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, పాల్గొన్న హెచ్ఎం వెంకటప్రసాద్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య పీడీ గోపాల్ రెడ్డి

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 26:**

బెళుగుప్పతో పాటు వివిధ గ్రామాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అధికారులు,నాయకులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్,టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక, వ్యవసాయ కార్యాలయంలో ఏవో పృథ్వీ సాగర్, మండల విద్యాశాఖ కార్యాలయంలో డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, జడ్పీ హైస్కూల్ లో హెచ్ఎం వెంకటప్రసాద్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, ఎస్బిఐ బ్యాంకు లో మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ గంగాధర గుప్తా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీలో మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, సీఈఓ పాండురంగ, శ్రీనివాస విద్యానికేతన్ లో కరస్పాండెంట్ శ్రీనివాసులు, సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయుల నాగరాజు కరస్పాండెంట్ మారెన్న, పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి మంజునాథ, తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సచివాలయాల వద్ద అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు.




తహసిల్దార్ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున. పోలీస్ స్టేషన్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎస్సై శివ



ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఇతర అధికారులు
బెళుగుప్ప పిఎసిఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీటీసీ కంచిరాముడు



జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న యాడికి సి ఎస్ డి టి మల్లేష్

## ఉత్తమ సిఎస్డిటిగా మల్లేష్‌కు అవార్డు

**యాడికి (తెలుగోడు), జనవరి 26:**

యాడికి సి ఎస్ డి టి గా విదులు నిర్వహిస్తున్న మల్లేష్ అందించిన సేవలకు గాను ఉత్తమ సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ అవార్డును పొందటం గర్వించదగ్గ విషయం అని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా యాడికి సి ఎస్ డి టి మల్లేష్ అవార్డును అందుకున్నారు. తాడిపత్రిలో ఉంటూ యాడికి సి ఎస్ డి టి గా విదులు నిర్వహిస్తూ మల్లేష్ విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతుండటం గమనార్హం అన్నారు. సి ఎస్ డి టి మల్లేష్ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని అకాంక్షిస్తూ పలువురు ప్రముఖులు ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. అలాగే యాడికి తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గుడిపాడు వీఆర్వో భీమేశ్వర్ రెడ్డి నకు కూడా ఉత్తమ అవార్డు గుంటకల్ ఆర్డీవో శ్రీనివాసులు చేతులు వేదుగా అందుకున్నారు.

## జిల్లా ఉత్తమ డివైఈవో పాటిల్ మల్లారెడ్డికి ఘన సన్మానం

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 26:**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఉత్తమ డివైఈవో అవార్డును అందుకున్న పాటిల్ మల్లారెడ్డిని సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. ఎంఈఓ 2 హరికృష్ణ, మండల విద్యాశాఖ కార్యాలయపు సిబ్బంది, ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ డివైఈవో అవార్డును అందుకున్న పాటిల్ మల్లారెడ్డి కి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎంఈఓ 2 హరికృష్ణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ చిరంజీవి, సీఆర్పీలు ఎర్రిస్వామి, నరసింహులు, బాలకృష్ణ,కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణవేణి, మెసెంజర్ శివ హైస్కూల్ ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ డివైఈవో పాటిల్ మల్లారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం



సిఎండి తేటి శివశంకర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏఈ మధుసూదన్.

## ఉత్తమ ఏఈగా మధుసూదన్‌కు అవార్డు

**పామిడి (తెలుగోడు), జనవరి 26 :** పామిడి ఏఈగా మధుసూదన్ అందించిన సేవలకుగాను ఉత్తమ విద్యుత్ ఏఈ అవార్డు పొందటం గర్వించదగ్గ విషయం అని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. తిరుపతిలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఎండి తేటి శివశంకర్ చేతుల మీదుగా పామిడి ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్ అవార్డు అందుకున్నారు. పామిడి ఏఈగా విధులు నిర్వహిస్తూ గుత్తిలో ఇంచార్జ్‌గా ఉన్న మధుసూదన్ విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ఏఈ మధుసూదన్ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని అకాంక్షిస్తూ పలువురు ప్రముఖులు ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు. ఉపాధ్యాయులు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**యాడికి (తెలుగోడు), జనవరి 26 :** యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఎంఈఓ 2 రామాంజనేయులు చేతులు మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీ రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఈరోజుకి దాదాపు 77 సంవత్సరాలు పూర్తి అయింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ఓటు హక్కుతో ఈరోజు సమాజంలో మనకు ఇంత గౌరవం దక్కింది. మహిళలకు ఆస్తి హక్కు గానీ రాజకీయ హక్కు ఇలా ప్రతి ఒక్కరికి అప్పుడు కనిపించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాడికి మండలం విద్యాశాఖ అధికారి. రామాంజనేయులు, యాడికి పండు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు, అధికార ప్రతినిధి చిటికల చిరంజీవి. ఉపాధ్యక్షుడు నల్లప్ప. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు. కుళ్లాయప్ప. వెంకట రాముడు. జక్కన్న, డేవిడ్, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జాతీయ నాయకుల వేషధారణలతో ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీనివాస విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు

## శ్రీనివాస విద్యానికేతన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

### జాతీయ నాయకుల వేషధారణలతో చిన్నారులు...

**బెళగుప్ప (తెలుగోడు), జనవరి 26 :** మండల కేంద్రమైన బెళుగుప్ప లో ని శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ హై స్కూల్ లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు హెచ్ఎం సుమ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన బస్ స్టాండ్ లో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



చిన్నారుల నృత్యాలు

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కనేకల్ (తెలుగోడు), జనవరి 26 :** మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్ జాతీయ పతాకాన్ని ఎదురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీ వో జయ సింహా రెడ్డి, లు జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర పోరాటం కోసం ఎంతో మంది యోధులు తమ ప్రాణాలు సైతం తెగించి స్వతంత్రాన్ని తెచ్చారని భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు. 77వ గణతంత్ర వేడుకలు సందర్భంగా కనేకల్ క్రాస్ లో నీ ప్రైవేట్ పాఠశాల విద్యానికేతన్ పాఠశాల25వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవికుమార్ 1000 మీటర్ల జాతీయ జెండాతో భారీ గణతంత్ర దినోత్సవ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో కూడిన పరేడ్ మరియు మార్చ్ పాస్ట్ స్వతంత్ర సమరయోధుల వేషధారణలు వివిధ రాష్ట్రాల సాంస్కృతిక సంప్రదాయాల ప్రదర్శనలు దేశభక్తి భావనము పెంపొందించి విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కోడి వంక ప్రాంతంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి దిగువగేరి వరకు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా లిటిల్ ఏంజెల్ పాఠశాల ఆతావుల్ల నేషనల్ పాఠశాలలు మరియు ప్రభుత్వ విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో లిటిల్ ఏంది పాఠశాల వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపగలరు ఆకట్టుకున్నాయి.



గణతంత్ర సందేశాన్ని తెలియజేస్తున్న తహసిల్దార్ బ్రహ్మయ్య



పురవీధుల్లో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యానికేతన్ విద్యార్థులు
మిలటరీ సైనికుల వేషధారణలో విద్యానికేతన్ విద్యార్థులు కరస్పాండెంట్ రవికుమార్

# ఉన్నతమైన లక్ష్యంతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు ..

**పామిడి (తెలుగోడు), జనవరి 26 :** ప్రతిఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యంతో మందుకెళ్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు పేర్కొన్నారు. పట్టణ రూరల్ ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ షర్మిల, డిటి రామకృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ తేజోష్ణ, పోలీసుస్టేషన్ నందు సిఐ శివశంకర్ నాయక్, ఎంఆర్సీలో ఎంఈఓ జయానాయక్, మేజర్ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి అశ్వర్థమయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుభద్రమ్మ, ప్రభుత్వాసుపత్రిలో అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తీక్ రెడ్డి, ఖాదరపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పురుషోత్తంబాబు, ఉపాధ్యాయుడు రామ్మోహన్, శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సీఈఓ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి, శ్రీ నలంద పాఠశాలలో డైరెక్టర్ రవి, కృష్ణవేణి పాఠశాలలో కరస్పాండెంట్ అనురాధ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని దేశాభివృద్ధికి దోహదపడటం, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం యొక్క సూత్రాలను నిలబెట్టడం మన సమిష్టి బాధ్యతను గుర్తుచేస్తుందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుల సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఇదిలావుండగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాల్లో జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.



పామిడి గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న ప్రభుత్వ ఉద్యోగులు

**గుత్తి (తెలుగోడు), జనవరి 26 :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గుత్తి పట్టణంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు సోమవారం ఉత్తమ సేవా అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. గుత్తి తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ బాబు ఆచారి, ఎస్సై సురేష్, వీఆర్వోలు సురేంద్ర బసినేపల్లి పవన్ కుమార్ , డిప్యూటీ ఎంపీడీవో టి.నరసింహారెడ్డి, మెప్మా చంద్రశేఖర్, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మల్లారెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ రుద్రాక్షి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ విష్ణు చరణ్ , జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అవార్డులను అందుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క గుత్తి మండలంలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులు రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవా అవార్డులను అందుకోవటం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గుత్తి ఎస్ఐ సురేష్
కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న గుత్తి వీఆర్వో సురేంద్ర, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ బాబు

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 26 :** పట్టణంలో అశోక్ పిల్లర్ సర్కిల్ , సిద్ధిఖ్ బాషా దర్గా వద్ద సోమవారం పాస్బాన్-ఎ-అహ్లే సున్నత్ కమిటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ ఆరోహణరావు హాజరై, జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఖాజీ హయాత్ భాషా ఖాద్రి మాట్లాడుతూ స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారని తెలిపారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటిష్ పాలన అనంతరం 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినా, 1950వ దశకంలోనే భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిందన్నారు. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారని తెలిపారు. ఈకార్య క్రమంలో ముస్లిం మత పెద్దలు ఖతీబ్ అరీఫ్, అన్వర్, మున్నా, అబ్దుల్లా, అడ్వకేట్ హనీఫ్, సలాం, నూర్ బాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీఐ ఆరోహణ రావుతో కలిసి జాతీయగీతాలాపన చేస్తున్న ముస్లిం సోదరులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ఖాజీ హయత్ బాషా ఖాద్రీ



ఎల్‌కెపిలో త్రివర్ణ పతాకం ఆవిష్కరిస్తున్న పద్మజ

## మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), జనవరి 26 :** మహనీయుల త్యాగాలు వారి ఆశయాలు మనకు స్ఫూర్తిదాయకం అని వక్తలు పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా లలిత కళాపరిషత్‌లో పరిషత్ కార్యదర్శి పద్మజ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. గణతంత్ర దినోత్సవం ద్వారా మన హక్కులను ఎలా కాపాడుకోవాలా అనేది మనకు రాజ్యాంగం సూచిస్తుంది అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ యొక్క ఆశయాలను మనం స్ఫూర్తిగా తీసుకొని నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ముఖ్యంగా స్మరించుకొనవలసిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని, ఏ దేశంలోనూ లేనటువంటి రాజ్యాంగాన్ని వ్రాసి భారతదేశం ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ సిబ్బంది వెంకటసుబ్బయ్య శ్రీనివాసులు జయప్రకాష్ నాయుడు గోపాల్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు.



బిసి స్టడీ సర్కిల్‌లో మువ్వన్నెల జెండా ఆవిష్కరిస్తున్న కుష్బూ కొఠారి

## వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఉత్తమ అవార్డులు

**యాడికి (తెలుగోడు), జనవరి 26 :** యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు. ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ స్వర్ణలతకు ఉత్తమ సేవ అవార్డులను జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఇ.వి దేవి అందించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇ.వి దేవి చేతులు మీదుగా విశిష్ట సేవలు అందించిన తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులుకు ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫిమేల్ హెల్త్ అసిస్టెంట గా పని చేయుచున్న స్వర్ణలత కూడా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఇ.వి దేవి చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించినందుకు ప్రశంసా పత్రం అందించారు. యాడికి ప్రభుత్వ వైద్య అధికారులు సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.





జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈవి దేవి నుంచి ఉత్తమ సేవా అవార్డులు అందుకుంటున్న తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ స్వర్ణలత

## పద్మవాణి హైస్కూల్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తాడిపత్రి (తెలుగోడు), జనవరి 26 :** స్థానిక విజయ నగర్ కాలనీలోని పద్మవాణీ హైస్కూల్ నందు సోమవారం 77వ గణ తంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాగ పీరయ్య గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, నేతాజీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జాతీయ పతాకావిష్కరణ గావించారు. పాఠశాల కరస్పాండెంట్ నాగపీరయ్య ఉపన్యశిస్తూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అభ్యసించి దేశ సేవకు పాటు పడాలన్నారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని అప్పుడే ప్రతి విద్యార్థి మంచి ప్రయోజకుడు కాగలడని తెలిపారు. మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నందు పాల్గొన్న ప్రతి విద్యార్థికి హెడ్ మిస్ట్రిస్ అలీమా బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యకమాలలో చిన్నారుల వేషధారణలు, దేశభక్తి గేయాల నృత్యాలు అందరిని అలరింపజేశాయి. చిన్నారుల ఉపన్యాసాలు, దేశభక్తి గేయాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో హెడ్ మాస్టర్ మహబూబ్ బాషా, లక్ష్మీదేవి, హరినాథ్ రెడ్డి, హాజివలి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





జాతీయనేతలకు పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న కరస్పాండెంట్ నాగ పీరయ్య. : జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న దృశ్యం



రెవెన్యూ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న తహసిల్దార్ షేక్షావలి

## సహకార, రెవిన్యూ కార్యాలయాల్లో ఎగిరిన మువ్వెనల జెండా

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో 77వ రిపబ్లిక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయం లో తహసీల్దార్ షేక్షావలి, సింగల్ విండో కార్యాలయం లో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ జీకే ఈరన్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ భరత్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, సీఈఓ హనుమంతరాయప్ప సిబ్బంది, ఎం రాయపురం ఉన్నత పాఠశాలలో మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రగౌడ్ పథకావిష్కరణ చేశారు. ఆయ కార్యాలయ ముఖ్య అధికారులు త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. గాంధీ, అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం పతాకావిష్కరణ పాల్గొన్న వక్తలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలను స్మరించుకున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను బాధ్యతలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే గౌడ్
సింగల్ విండో కార్యాలయంలో పతాకావిస్కరణ చేస్తున్న నాయకులు

## రాజ్యాంగాన్ని గౌరవించడం అందరి బాధ్యత

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అందరి బాధ్యతని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరిప్రసాద్ పేర్కొన్నారు. లేపాక్షి మండలం చోళ సముద్రం ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే హరిప్రసాద్ రవిశంకర్ సంయుక్తంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోలో భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ ముందుకు సాగిన ఈ ర్యాలీ చోళ సముద్రం గ్రామంలోని వాడవాడలా తిరిగి స్వాతంత్ర ఉద్యమాన్ని గుర్తుచేసేలా జరిగిందని పిల్లల తల్లిదండ్రులు హర్షం వెలిబుచ్చారు. అనంతరం పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ఉపాధ్యాయులు మన భారతదేశ జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పిస్తూ 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చోళ సముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ మాట్లాడుతూ రిపబ్లిక్ డే అంటే భారత గణతంత్ర దినోత్సవం అంటారని దీనికి పరిపూర్ణమైన అర్థం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామిక గణతంత్ర దినోత్సవంగా అభివర్ణిస్తారని గుర్తు చేశారు ఇంకనూ భారత రాజ్యాంగం రాయడానికి అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా , డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ భారత రాజ్యాంగ అధ్యక్షుడిగా ఉంటూ రెండు సంవత్సరముల 11 నెల ల 18 రోజులపాటు కృషిచేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగిందని హరిప్రసాద్ వివరించారు. ఇది సంపూర్ణ స్వాతంత్ర దినోత్సవం గా మనం గుర్తించాలని పిల్లలు రేపటి పౌరులుగా తమ బాధ్యతలను హక్కులను కాపాడుకుంటూ ముందుకు సాగాలని పెద్దలు తమ బాధ్యతలను విస్మరించ రాదని హరిప్రసాద్ గుర్తు చేశారు మన భారతదేశానికి మన రాజ్యాంగం వెన్నెముక లాంటిదని రెండు కళ్ళు లాంటివని హరిప్రసాద్ వర్ణించారు అంతేకాకుండా ప్రపంచంలోనే మన భారత రాజ్యాంగం ఎంతో ఉన్నతమైనదని ఉత్తమమైనదని లిఖిత రాజ్యాంగం అని హరిప్రసాద్ పేర్కొన్నారు అమరవీరుల త్యాగాలను స్వాతంత్ర సమరయోధుల పోరాటాన్ని ఈ సందర్భంగా తన పాటల రూపంలో హరిప్రసాద్ పిల్లలను ఆకర్షించేలా తల్లిదండ్రులకు అర్థమయ్యేలా పాటలాగా పాడుతూ వివరించారు.
అంతేకాకుండా దేశభక్తి గీతాలు ఆలపిస్తూ పిల్లలు ఉపన్యాసాలు ఆకట్టుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంచే డాన్సులు అన్నీ కూడా అలనాటి స్వాతంత్ర సమరోద్యమాన్ని గుర్తు చేశాయని హరిప్రసాద్ తెలిపారు ఇంకను భారత గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పిల్లలకు పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు హరి ప్రసాద్ అందజేశారు. అనంతరం చోళ సముద్రం పెద్దలు నారాయణస్వామి పిల్లలకు బిస్కెట్స్ తీపి పంపకాలు పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా చోళ సముద్రం ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం నారాయణస్వామిని వెంకటేశులు ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత సునీత లక్ష్మీదేవి నాగ కల్పన పిల్లల తల్లిదండ్రులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న చోళ సముద్రం ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు
దేశభక్తిని చాటుతున్న చిన్నారులు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
ఉత్తమ సేవలకు అందించిన అధికారులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం లైన్ ఇన్స్పెక్టర్ హనుమంతరావుకు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్సీ కే సంపత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నగేష్ కు కూడా ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎ ఇ జాముద్దీన్, లైన్మెన్ మూర్తి, శుభాకాంక్షలు తెలియజేశారు.



ఉత్తమ సేవలందించిన అధికారులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



సంపత్ కుమార్ నుంచి ప్రశంస పత్రాలన అందుకొంటున్న హనుమంతరావు, నగేష్

## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలి

### శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు .. రాష్ట్ర వక్కలిగ కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ..

**అమరాపురం (తెలుగోడు), జనవరి 26 :**
విద్యార్థులు ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర వక్కలిగ, కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం సిరా రోడ్డులోని శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వక్కరిగ, కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ను ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర వక్కలిగ, కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న రాష్ట్ర వక్కలిగ కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ , వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ పాఠశాల కమిటీ కార్యదర్శి మంజునాథ్



రాష్ట్ర వక్కలిగా కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు

మాట్లాడుతూ భారతదేశానికి లిఖిత రాజ్యాంగాన్ని తీసుకుని వచ్చిన డాక్టర్ బి.ఆర్ ఉఅంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శ ప్రియుడు అని అన్నారు, ఆయన అందించిన రాజ్యాంగ ద్వారా దేశ పరిపాలన జరుగుతోందని తెలిపారు. విద్యార్థులు బాగా చదవాలని పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు..
పాఠశాలకు కావలసిన కనీస సౌకర్యాలు అందజేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కార్యదర్శి మంజునాథ్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మహేంద్ర గ్రానైట్ అధినేత నాగభూషణ్ , తిప్పేస్వామి జగన్నాథ్, వీరకేతప్ప, నాగప్ప, తదితరులు రాష్ట్ర వకలిగ కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ కు శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు , నాయకులు వీరప సముద్ర మంజునాథ్, గౌడనకుంట చెరువు సంఘం అధ్యక్షుడు గురు సిద్ధప్ప, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు,.



మాట్లాడుతున్న శ్రీ సాయి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి, రాష్ట్ర వక్కలిగ కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

## బజరంగి టోర్నీ మొదటి విజేత ఎస్ రాయపురం జట్టు

**అగళి (తెలుగోడు), జనవరి 26 :**
మండల పరిధిలోని హుళ్లేకేరా గ్రామసమీపంలోని క్రీడామైదానంలో మూడు రోజులపాటు నిర్వహించిన బజరంగి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీలో ఎస్ రాయపురం జట్టు విజేతగా నిలిచింది, ఈ టోర్నీలో మూడు రోజులపాటు 12 చెట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్లో ముక్కడంపల్లి జట్టు ఎస్.రాయపురం జట్టు తలపడగా మొదటి బ్యాటింగ్ చేసిన ఎస్. రాయపురం జట్టు ఆరు ఓవర్లకు 56 పరుగులు చేశారు, తర్వాత బ్యాటింగ్ చేసిన ముక్కడంపల్లి జట్టు ఆరు ఓవర్లకు గాను 37 పరుగులు చేశారు, దీంతో ఎస్.రాయపురం జట్టు విజయం సాధించింది, జట్టు నాయకుడు రాజు ప్రిన్స్ ట్రోఫీని అందుకున్నారు. మొదటి బహుమతి కింద మాజీ ఎంపీపీ కంబదపల్లి బసవరాజు,పి బ్యాడిగెరా శ్రీధర్, ఉల్లేకెర బూతరాజు 40,000 రూపాయల నగదుతోపాటు ట్రోఫీని అందించారు, రెండవ బహుమతి రన్నర్ జట్టు ముక్కడంపల్లి గేమ్ చేంజర్ జట్టుకు ఉల్లేకెర రంగనాథ్, ఉల్లేకెర దీపక్ 20 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీని అందించారు, మూడవ బహుమానంగా ఉల్లేకెర బజరంగీ వారియర్స్ ఫ్రెండ్స్ జట్టుకు ఎంపీపీ రేణుక కామరాజ్ 15 వేల రూపాయలు నగదుతో పాటు ట్రోఫీని ప్రధానం చేశారు, ఈ సందర్భంగా జట్టుకు సహకరించిన ఆటగాళ్లకు ప్రజకు ఆర్గనైజర్ లు బజరంగి ఫ్రెండ్స్ జట్టు సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ టోర్నీకి ఆట స్థలాన్ని సమకూర్చిన దొడ్డరంగే గౌడ్ కు క్రీడాకారులందరి తరపున ప్రత్యేక



40 వేల రూపాయల చెక్ తో పాటు ట్రోఫీ అందుకుంటున్న విజేత ఎస్ రాయపురం జట్టు

కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా క్రీడాకారులకు సపోర్టుగా ఉండి సహకరించి అతిథులుగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజ్, మండల పార్టీ అధ్యక్షులు డి తిప్పేస్వామి, సర్పంచులు లక్ష్మీ లింగరాజు, రామకృష్ణప్ప, ఎంపిటిసి సురేష్, సీనియర్ నాయకులు కేఎన్ పల్లి సురేష్, ఎల్ మహేష్, ఆర్ డి భోజరాజు, ఉల్లేకెర త్యాగరాజు, దేవరాజు, భూతరాజు, డీలర్ మంజునాథ్, ప్రింటింగ్ ప్రెస్ మహేష్, సిద్ధగంగప్ప, మంజు చరణ్, హనుమంతరాయుడుఆర్గనైజర్లు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రెండవ బహుమతి అందుకుంటున్న ముక్కడంపల్లి గేమ్ చేంజర్ జట్టు. మూడవ బహుమతి అందుకుంటున్న బజరంగి వారియర్స్ ఫ్రెండ్స్ జట్టు

## ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో రెపరెపలాడిన జాతీయ జెండా

**అగళి (తెలుగోడు), జనవరి 26 :**
మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో అలాగే పాఠశాలలలో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జడ్పిటిసి ఉమేష్ సుబ్బారావు ఆర్ ఐ చంద్రశేఖర రావు బీసీ బాయ్స్ హాస్టల్ లో సికిందర్ భాష, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శోభారాణి, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో, డిఆర్డిఏ ఐకెపి వెలుగు కార్యాలయం లో జడ్పిటిసి ఉమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అగళి, మధూడి, ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరచిన నలుగురు బాలికలకు జెడ్పిటిసి ఉమేష్ బ్యాగులను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ మాతృభూమి కోసం తమ ధనమాన ప్రాణాలను అర్పించి త్యాగం చేసిన



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న జడ్పిటిసి ఉమేష్.



తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న అధికారులు నాయకులు
ఆర్జిపల్లి సచివాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ సన్నమ్మ రంగయ్య

వారెందరో మహానుభావులు అందరికీ వందనాలు తెలియజేస్తూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన శుభోదయం ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్రావు, ఏఎస్ఐ శ్రీరాములు, డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి ప్రకాష్, ఎంఈఓ కృష్ణమూర్తి రాజు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు, వీఆర్వోలు, సూర్యప్రకాష్, దొడ్డేగౌడ్, నరసింహమూర్తి, కీర్తిరాజు, సర్పంచ్ సన్నమ్మ రంగయ్య, నరసింహమూర్తి, లక్ష్మీ లింగరాజు, మాజీ సర్పంచ్ నింగన్న, మాజీ ఎంపీటీసీ మల్లేష్, ఆయాకార్యాలయపు సిబ్బంది, నాయకులు మాజీ ఎంపీపీ నరసింహప్ప, కోడి పల్లి రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బూతరాజు, డాబారంగ, తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల చిత్రపటాలను ఊరేగిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

## టీడీ పల్లి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**రొళ్ల (తెలుగోడు), జనవరి 26 :**
మడకశిర మండల పరిధిలోని తిరుమల దేవరపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం భారత గణతంత్ర దినోత్సవం 77వ వేడుకల సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా జాతీయ గీతాలను విద్యార్థుల ఆలపిస్తూ పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.భూతన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు కే భూతన్న

## ఇరిగేపల్లి పంచాయతీ మాజీ వార్డు మెంబర్ మృతి

### శోకసంద్రంలో కుటుంబీకులు

**అగళి (తెలుగోడు), జనవరి 26 :**
మండలంలోని ఇరిగేపల్లి పంచాయతీ ఇరిగేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ టిడిపి వార్డ్ మెంబర్ మండి నింగప్ప అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మరణించారు. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీపీ మల్లేష్ మాజీ సర్పంచ్ నంద రాజనపల్లి నింగన్న మృతుని గృహము వద్దకు వెళ్లి నింగప్ప మృతదేహానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.



నింగప్ప (ఫైల్ ఫోటో)



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ నింగన్న మాజీ ఎంపిపి మల్లేష్



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న నాయకులు శ్రీనివాసాచార్, కసాపురం శివన్న

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం

**అగళి (తెలుగోడు), జనవరి 26 :**
మండల పరిధిలోని కసాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఆచార్, పంచాయతీ కమిటీ అధ్యక్షులు శివన్న పాల్గొన్నారు, ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న నాయకులు శ్రీనివాసాచార్, కసాపురం శివన్న


ఆపద మిత్ర వీరభద్రయ్య

## అనంతపురంలో ఆపదమిత్ర వలంటీర్ల ప్రత్యేక కార్యక్రమం

పాల్గొన్న మధూడి, వీరభద్రయ్య త్రివేణి..

**అగళి (తెలుగోడు), జనవరి 26 :** అనంతపురంజిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు, జిల్లాలో ఉన్న ఆపద మిత్ర వాలంటీర్లకు సోమవారం గౌరవ కేంద్ర యూనియన్ మంత్రి వర్యులు చే ఆన్లైన్ ద్వారా ఒక ప్రోగ్రాం ఏర్పాటు చేసారని ఆ కార్యక్రమంలో అగళి మండలానికి చెందిన మధూడి యువ ఆపద మిత్రలు వీరభద్రయ్య త్రివేణి పాల్గొన్నట్లు తెలిపారు.


షెడ్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## మైనార్టీ మహిళ మెహతాజ్ కి న్యాయం

హోటల్ నిర్వహణకు స్థలం, లక్ష రూపాయల ఆర్థిక సాయం

**అనంతపురం (తెలుగోడు), జనవరి 26 :** అనంతపురం నగరంలో ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన మైనార్టీ మహిళ గానుగ మెహతాజ్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో న్యాయం జరిగింది. ఆమె గత కొన్నేళ్లుగా కమలానగర్ లోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద హోటల్ నిర్వహిస్తుండే వారు. అయితే ఆ హోటల్ ను తొలగించారని.. ఆస్థలాన్ని మరొకరికి ఇస్తున్నారంటూ ఆమె కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా చొరవ తీసుకుని.. డీసీఎంఎస్ అధికారులతో మాట్లాడారు. దీంతో అధికారులు హోటల్ వద్ద స్థలాన్ని పరిశీలించి.. ఆమెకు కొంత స్థలాన్ని కేటాయించారు. ఇందుకు సంబంధించిన అనుమతుల్ని పోలీసులతో కలిసికి ఆమెకు అందజేశారు. గతంలో తన బంకు డేమేజ్ అవ్వడంతో నష్టపరిహారంగా లక్ష రూపాయలను ప్రత్యర్థుల నుంచి కట్టించారు. ఇక పై ఆమెకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారు స్పష్టం చేశారు. తనకు కష్ట సమయంలో ఎమ్మెల్యే అండగా నిలిచారని ఇందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మెహతాజ్ తెలిపారు.

## నిర్మల హైస్కూల్‌లో జెండా ఆవిష్కరించిన డీసీపీ షేక్ షాహారిన్ బేగం

**విజయవాడ, జనవరి 26 :** విజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ షేక్ షాహారిన్ బేగం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. గౌరవ అతిథిగా సంస్కృతి–వారసత్వ శాఖ డైరెక్టర్ శాంతి నరిసెట్టి, విశ్రాంత భౌతిక శాస్త్ర అధ్యాపకుడు ఐ.ఎన్. ప్రకాష్, శివ శంకర్ కస్తూరి, పాఠశాల ప్రిన్సిపాల్ జిబి ఆంటోని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ షేక్ షాహారిన్ బేగం మాట్లాడుతూ పాఠశాల సమగ్ర విద్యా విధానాన్ని ప్రశంసిస్తూ, విద్యార్థులను సరైన దారిలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మార్చ్ పాస్ట్?లో బ్లూ గ్రూప్?కు షీల్డ్ అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




వలస గ్రామ సచివాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప

**అమరాపురం (తెలుగోడు), జనవరి 26 :** అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం మరియు వలస పంచాయతీ కార్యాలయం నందు 77వ. గణతంత్ర వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి ఒక్కలిగ చైర్మన్ శ్రీ లక్ష్మీనారాయణ మండల సింగల్ విండో అధ్యక్షులు గణేష్ మాజీ కన్వీనర్ శివరుద్రప్ప క్లస్టర్ ఇంచార్జ్ చన్నప్ప పంచాయతీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, రాఘవేంద్ర, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి కార్యదర్శి మంజన్న



అమరాపురం పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండా ఎగరవేస్తున్న ఎస్సై వలి బాష
తాసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాసిల్దార్ లక్ష్మీనరసింహ

# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

**అమరాపురం (తెలుగోడు), జనవరి 26 :** మండలంలో 77వ. గణతంత్ర వేడుకలను అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమరాపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. వలి భాష తాసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ లక్ష్మీనరసింహ, ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో రామారావు, వెలుగు కార్యాలయం ఏ.పి.ఎం. ముత్యాలప్ప, ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహం వార్డెన్ మాధవి, కేజీ వి బి ప్రిన్సిపాల్ జానకి, డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ, అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర అమరాపురం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. శ్రీదేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి,,శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి శ్రీ వాసవి విద్యా మందిరం,


జాతీయ నాయకుల ఫోటోలతో ఊరేగింపుగా వెళ్తున్న అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు


జాతీయ నాయకుల ఫోటోలతో ఊరేగింపుగా వెళ్తున్న అమరాపురం శ్రీ సరస్వతీ విద్యా మందిరం విద్యార్థులు

ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి, శ్రీ సరస్వతీ విద్యా మందిరం, ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ , ఎం. జె. ఎం. ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాల్మన్, జీ.కే ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇబ్రహీం, వివిధ పాఠశాలలలో ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామ సచివాలయాల వద్ద ఆయా సర్పంచులు, ఉపసర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. అమరాపురం పట్టణంలో జాతీయ నాయకుల ఫోటోలతో ఊరేగింపు నిర్వహించారు.శ్రీ జరిగిన సమావేశాలలో భారత రాజ్యాంగం గురించి వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాలని వారు సూచించారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న అమరాపురం ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ మాధవి
గణతంత్ర వేడుకల సందర్భంగా కోలాటం ఆడుతున్న శ్రీదేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు

# గుడిబండలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**గుడిబండ (తెలుగోడు), జనవరి 26 :** మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల కళాశాల లో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కేశవరెడ్డి సింగల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడు మద్దనకుంటప్ప పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ చంద్రశేఖర్ ఇలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే పలు పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన దేశభక్తి గీతాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గుడిబండ ఎం జె పి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు క్రీడ సామాగ్రిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ జగదీష్, ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రంగా భాష్యం, జ్ఞానవృక్ష ట్రస్ట్ చైర్మన్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడు మద్దనకుంటప్ప జాతీయ జెండాను వివరిస్తున్న దృశ్యం



గుడిబండ తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాసిల్దార్ శ్రీధర్
విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందిస్తున్న దృశ్యం

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జగన్నాథ్ గురువప్ప నడులుడం నరసింహమూర్తి మీసేవ నిరంజన్ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ ఆయకట్టు అధ్యక్షులు తిప్పేస్వామి మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మాజీ డీలర్ శివ ఆటో ఈరన్న సుబ్బారెడ్డి బూత్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి జడ్పీ హైస్కూల్ మరియు ఎంపీపీ హై స్కూల్ సిబ్బంది అలాగే విద్యార్థి విద్యార్థినీలు పంచాయతీ కార్యదర్శి వీరకరియప్ప స్వర్ణ గ్రామం సిబ్బంది కార్యక్రమానికి పాల్గొన్నారు.


అమరాపురం వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు గణేష్ జాతీయ జెండాను ఎగరవేస్తున్న దృశ్యం
జాతీయ నాయకుల ఫోటోలకు పూజలు నిర్వహిస్తున్న మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్


పుట్టపర్తి టిడిపి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

## స్వర్ణాంధ్ర ప్రదేశ్ వైపు అడుగులు వేద్దాం

పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి..
మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి..

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 26 :** స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనే 2047 లక్ష్యంగా అభివృద్ధి వైపు మనం అడుగులు వేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి సంక్షేమం ,అభివృద్దే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ 77 వ భారత్ రాజ్యాంగం మనకు ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వం ,సౌభ్రాతృత్వం విలువలను మనం జీవితంలో ఆచరించినప్పుడే నిజమైన గణతంత్ర దినోత్సవ వేడుకలకు సార్థకత అన్నారు. చేసిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువలను కాపాడుతూ రాష్ట్ర ప్రగతి పథంలో ముందుకు నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు పుట్టపర్తి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు,సామకోటి ఆదినారాయణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,బెస్త చలపతి, సింగిల్ విండో అధ్యక్షులు విజయ కుమార్,శ్రీరామ్ రెడ్డి ,చెన్నకృష్ణ ,ఓబులేసు,గంగాధర్ నాయుడు, అంబులెన్స్ రమేష్, పుల్లప్ప ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మహిళా నాయకురాళ్లు

## అమరావతిలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 26 :** రాష్ట్రస్థాయి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి నేలపాడులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్?ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు. వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, కర్నూలు ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్, సీఆర్పీఎఫ్, కేరళ రాష్ట్ర పోలీస్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్, ఎన్సీసీ (బాయ్స్), ఎన్సీసీ (గరల్స్), ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ (బాయ్స్ అండ్ గరల్స్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాయ్స్ అండ్ గరల్స్), యూత్ రెడ్ క్రాస్ (బాయ్స్) కంటింజెంట్స్ కవాతును నిర్వహించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్ కు మొదటి స్థానం, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు రెండో స్థానం, కాన్సులేషన్ ప్రైజ్ గా కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్ కు అందించారు. పెరేడ్ లో ప్రధానంగా బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ ఆహుతులను అలరించాయి. పెరేడ్ కు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీ బీ. రాజకుమారి నోడల్ ఆఫీసర్ గాను, డీఐజీ డా. కె. ఫకీరప్ప కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గాను వ్యవహరించారు. పెరేడ్ కమాండర్ గా జంగారెడ్డి గూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత, పెరేడ్ సెకండ్ ఇన్ కమాండ్ ఏపీఎస్పీ మొదటి ఐఆర్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీ.ఎన్. శ్రీనివాసరావు, పెరేడ్ అడ్జుటెంట్ కాకినాడ ఏపీఎస్పీ 3 వ బెటాలియన్ ఎం. శివరామకృష్ణ ం వ్యవహరించారు. రిపబ్లిక్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దంపతులు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు, పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామలరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. అమరావతి రాజధానిలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి.

**ఆకట్టుకున్న అలంకృత శకటాలు..**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి.

## పేద మహిళకు నిత్యావసరాలు పంపిణీ

**అనంతపురం రూరల్ (తెలుగోడు), జనవరి 26 :** పేద కుటుంబానికి చెందిన మాదమ్మాకు నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ ఎస్ నిర్మలమురళి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. సోమవారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో ఒక బియ్యం ప్యాకెట్, 33 రకాల సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సిద్ధంశెట్టి పాండురంగయ్య శెట్టి, ఉమామహేశ్వరి దంపతుల జ్ఞాపకార్థం శ్రీమతి అనిలా రాజ్ కుమార్, రిత్విక్ సాయి, అమర్ కుమార్ సహకారం అందించినట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కనగానపల్లికి చెందిన మాదమ్మ ఆయా పని చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆమె భర్త రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు వారిని చదివిస్తూ, వృద్ధులైన తన తల్లిదండ్రులను మతిస్థిమితం లేని తమ్ముడు, అత్తని మాదమ్మే చూసుకుంటోంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను గమనించి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శివ స్వామి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.


మహిళకు నిత్యావసరాలు అందిస్తున్న త్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ ఎస్ నిర్మలమురళి



కౌతాళం తాహసీల్దారు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నతాహసీల్దారు రజనీకాంత్ రెడ్డి. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# కౌతాళం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కౌతాళం (తెలుగోడు), జనవరి 26:**
కౌతాళం మండలంలో పరిధిలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం రోజున ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన జాతీయ జెండాలు రెపరెపలాడుతూ దేశభక్తి భావాన్ని ప్రతిబింబించాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, గ్రామ సచివాలయాలు, సహకార సంఘాలకు, రాజకీయ పార్టీ కార్యాలయాలు పండుగ వాతావరణంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

కౌతాళం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రజనీకాంత్ రెడ్డి అధ్వర్యంలో అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, త్రివర్ణ పతాక ఆవిష్కరణలో పాల్గొన్నారు. కౌతాళం తహశీల్దారు రజనీకాంత్ రెడ్డి మహత్మ గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మన దేశంలో ఉందని, రాజ్యాంగంలో పొందు పరిచిన దేశ సమగ్రతను, సార్వభౌమాధికారంను ప్రతి ఒక్కరూ కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది డీలర్స్ పాల్గొన్నారు



కౌతాళం సొసైటీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన అల్లూరి వెంకట పెద్దిరాజు . గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్



ఎంపీపీ స్కూలులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ స్కూల్ చైర్మన్ ఈరన్న వైస్ చైర్మన్ ఎన్టీఆర్ నగర్ బాష. విద్యార్థులు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కౌతాళం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ అశోక్ కుమార్ రెడ్డి పతాకావిష్కరణ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కౌతాళం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కౌతాళం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, బాలికల విద్యే సమాజ ప్రగతి అన్నారు.

మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కౌతాళం మండలం కేంద్రం గ్రామ పంచాయతీ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపిపీ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అంబ్రేష్,కో-ఆప్షన్ మెంబర్ మాబుసాబ్,వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి ,మండల పరిపాలన అధికారి శ్రీ గోపాల్ మండల పంచాయతీ అధికారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి వై.యోగేశ్వర్ రెడ్డి, పంచాయతీ శానిటరీ మేస్త్రి సుబ్రమణ్యం ,వార్డు సభ్యులు, పారిశుధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఎంపీపీ స్కూల్లో జరిగిన 77 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ , ఎంపీపీ స్కూల్ చైర్మన్ ఈరన్న , వైస్ చైర్మన్ ఎన్టీఆర్ నగర్ భాష సోషల్ మీడియా లింగన్న పాల్గొన్నారు.

కౌతాళం జడ్పీ హైస్కూలలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు . జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు అల్లూరి వెంకటపతి రాజు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానంద్, సొసైటీ డైరెక్టర్ నబి సాబ్, టిడిపి యువ నాయకులు సుల్తాన్ సుభాన్, గొట్టయ్య, నబి, రేవన్న, హాజీవలి, మల్లయ్య, వీరేష్, యేసయ్య, సీఈవో వెంకటేశ్వర్లు, బసవరాజు సొసైటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మువ్వన్నెల జాతీయ జెండాను కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా ఎగరవేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని గురించి విద్యార్థులకు విపులంగా తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ విన్యాసాలు చాలా చక్కగా ఆకట్టుకున్నాయి.

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్ ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి చేతుల మీదుగా మెడల్స్ ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న, పర్యవేక్షకులు జయలక్ష్మి, రాజు, భీమేష్, ఉపాధ్యాయులు శిరీష, ముంతాజ్, రామలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.





కౌతాళం ప్రతిభ హైస్కూల్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల విన్యాసాలు. డాన్సులతో అలరించిన చిన్నారులు

# బాలికలు, మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

## డీఎస్పీ భార్గవి..

**కోసిగి (తెలుగోడు), జనవరి 26:**
సమాజంలో బాలికలు, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఎవరు భయపడవలసిన పనిలేదని ఏదైనా సమస్య వస్తే తమదృష్టికి తీసుకు రావాలని ఎమ్మిగనూరు డివిజన్ డీఎస్పీ భార్గవి అన్నారు. సోమవారం నాడు , కోసిగి సిఐ బిఏ మంజునాథ్ అధ్యక్షతన, కోసిగి గ్రామం నందు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ భార్గవి మాట్లాడుతూ , సమాజంలో మహిళలు , బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు, వేధింపులు లేదా అన్యాయాలు ఎదుర్కొన్నా భయపడకుండా ధైర్యంగా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. డయల్ 112, మహిళా హెల్ప్?లైన్?లు మరియు ఇతర అత్యవసర సేవలు మహిళల భద్రత కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు తమ పరిసర ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

సిఐ మంజునాథ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలు ఎక్కువగా బాధితులవుతున్న సైబర్ నేరాలు మరియు ఆన్?లైన్ మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా అనుమానాస్పద లింకులు, ఏ పి కె ఫైళ్లు ఓపెన్ చేయడం వల్ల బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. ఓటిపి లు, ఏ టి ఎమ్ పిన్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయకూడదని స్పష్టంగా తెలిపారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 కు ఫోన్ చెయ్యడం గాని లేదా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు.

ఎస్సై రమేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని వివరించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం కొనసాగాలంటే పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం తప్పనిసరిగా అవసరమని తెలిపారు. గ్రామాల్లో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, తెలియని వ్యక్తుల కదలికలు లేదా అక్రమ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తే గ్రామాల్లో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ భార్గవి

# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు (తెలుగోడు), జనవరి 26:**
ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. లావణ్య ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. లావణ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం ఒక జాతీయ వేడుక కాదు ఇది మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారతదేశాన్ని ప్రపంచంలోనేప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దిన రోజుకు నివాళి. మనల్ని నిర్వహించే ఆదర్శాలను గౌరవించడానికి 75 సంవత్సరాల క్రితం జనవరి 26న మన వ్యవస్థాపక పత్రం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది దాదాపు మూడు సంవత్సరాలతర్వాత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26 రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని అన్నారు. ఈ వేడుకల్లో పి ఈ టి ప్రభావతి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



డ్రిల్ చేస్తున్న విద్యార్థులు



ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ పి. లావణ్య . భారతమాత వేషధారణలో చిన్నారి

# ఉరుకుంద దేవస్థానం శకటానికి 2వ బహుమతి

**కౌతాళం (తెలుగోడు), జనవరి 26:**
కౌతాళం మండలంలో ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ వీరన్న స్వామి దేవస్థానం కర్నూలులో జరిగిన 77వ గణతంత్ర వేడుకల్లో ప్రదర్శించిన శకటాల ప్రదర్శనలో ఉరుకుంద శ్రీలక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం శకటానికి 2వ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థానం సిబ్బంది. అర్చకులు పాల్గొన్నారు. సిబ్బందికి కలెక్టర్ బహుమతి అందించారు.





కర్నూలులో జరిగిన 77 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం శకటం





ఉత్తమ ఏఈఈగా ప్రశంసా పత్రం అందుకుంటున్న దిట్టికాటి సతీష్

# ఉత్తమ ఏఈఈగా సతీష్‌కు ప్రశంసా పత్రం

పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 26:
కర్నూలు జిల్లా నర్నూర్ లోని ఎంఆర్టీ 400 కేవీ సబ్?స్టేషన్ పరిధిలో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న పెద్దకడబూరుకు చెందిన దిట్టికాటి సతీష్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కర్నూలులో ఉత్తమ ఏఈఈగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా దిట్టికాటి సతీష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం వంటి విశిష్ట సందర్భంగా ఉత్తమ ఏఈఈగా గుర్తింపు పొందడం తనకు గర్వకారణమని అన్నారు. ఈ ప్రశంసా పత్రం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. ఆయనకు లభించిన ఈ గౌరవం నర్నూర్ లోని ఎంఆర్టీ కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సేవల నిర్వహణలో చేసిన కృషికి నిదర్శనమని సహచర అధికారులు ప్రశంసించారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి (తెలుగోడు), జనవరి 26:**
పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తోపాటు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,ఇతర ప్రజా ప్రతినిధులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.
డి ఆర్ డి ఏ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో విద్యార్గులు చేపట్టిన 1000 అడుగులు జాతీయ జెండా ప్రదర్శన లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పేకాటరాయుళ్ల అరెస్టు

## రూ. 15,050 నగదు స్వాధీనం ఎస్ఐ నిరంజన్ రెడ్డి

**పెద్దకడబూరు (తెలుగోడు), జనవరి 26 :**



పెద్దకడబూరు గ్రామ శివారుల్లో ఉన్న ఎదలగట్టులో పేకాటరాయుళ్లు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. నిందితుల నుండి రూ. 15,050 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే నిందితులతో కర్ణాటక మద్యం 96 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం ఆదోని రెండవ అదనపు మొదటి తరగతి మెజిస్ట్రేట్ కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**కోసిగి (తెలుగోడు), జనవరి 26 :**
మండలం పరిధిలోని పెద్ద బొంపల్లి గ్రామంలో ఎలకాటి నరసన్న సోమవారం తెల్లవారుజామున ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. రాత్రి మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవపడి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు నరసన్న పాల్పడినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారు ఒక్కసారిగా ఎగిసి పడిన మంటలను ఆర్పి 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా మంత్రాలయం నుండి అంబులెన్స్ వచ్చి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేసినట్లు తెలిసింది. కాగా మద్యం మత్తులో ఒంటిపై పెట్రోల్ పోసుకోగా చాలా వరకు ఒళ్ళు ఖాళీ బొబ్బలు వచ్చినట్లు తెలిసింది .ఇతనికి భార్యతో పాటు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.



గాయాలపాలైన నరసన్న

# సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా: రష్మిక



ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం. తెలుగులో లేడీ ఓరియెంటెడ్ సినిమా 'మైసా'లో కీలక పాత్రలో నటిస్తుండగా, విజయ్ దేవరకొండ 14వ సినిమాలోనూ హీరోయిన్‌గా ఎంపికైంది. మరోవైపు బాలీవుడ్‌లో 'కాక్‌టెయిల్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. నటిగా, డాన్సర్‌గా తనను తాను విభిన్నంగా ప్రెజెంట్ చేసుకుంటూనే, అవసరమైతేనే ఐటం పాటలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నదే రష్మిక స్టాటజీగా కనిపిస్తోంది.

# 30న వస్తున్న విజయ్ సేతుపతి గాంధీ టాక్స్

టాకీ యుగం ప్రారంభమైన తర్వాత వచ్చిన అతి తక్కువ ప్రయోగాత్మక చిత్రాల్లో 'పుష్పక విమానం' ఒకటి. ఆ కోవలో మళ్లీ ఇన్నేళ్ల తర్వాత మూవీ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది 'గాంధీ టాక్స్'.విజయ్ సేతుపతి, అదితీరావ్ హైదరీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. కిశోర్ పాండురంగ్ బేలేకర్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు అందుకుందీ సినిమా. ఈ నెల 30న థియేటర్లలో విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.




# నీల్-ఎన్టీఆర్ కాంబినేషన్ డ్రాగన్ తుదిదశకు షూటింగ్



జూన్ 25న విడుద లచేసేలా ప్లాన్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్-ఇండియన్ సినిమా పై తాజాగా క్రేజీ అప్‌డేట్ బయటికి వచ్చింది. వర్కింగ్ టైటిల్: డ్రాగన్ పేరుతో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో దూసుకుపోతోంది.తాజాగా ఈ సినిమా ప్రస్తుత షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఎక్కువగా నైట్ ఎఫెక్ట్‌తో నైట్ షూటింగ్ నిర్వహించారని టాక్. తదుపరి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ అంటేనే భారీ యాక్షన్, డార్క్ టోన్, పవర్‌ఫుల్ ఎలివేషన్లు గుర్తుకు వస్తాయి. అదే ఫార్ములాను ఈసారి ఎన్టీఆర్ స్థాయికి మించి చూపించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ప్యూర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు అత్యంత ఇంటెన్స్‌గా ఉండబోతున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ యాక్షన్ రోల్స్‌లో ఇది ఒకటిగా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది.ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అన్ని సినిమాల్లోకెల్లా ఇదే బెస్ట్ మూవీ అవుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌసెస్‌గా గుర్తింపు పొందిన మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రవి బస్రూర్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్, కీలక పాత్రలో అనిల్ కపూర్ కనిపించినున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది. జూన్ 25 సినిమాని విడుదల చేసే ప్లాన్ చేస్తున్నారు.



# ఇరుముడితో రవితేజ కొత్త మూవీ

మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళు ్లగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.

# చిత్రపరిశ్రమకు వచ్చే వారిని ప్రోత్సహించాలి

## ఇక్కడ కాస్ట్ కౌచింగ్ అంటూ ఏదీ లేదు

సినిమా ఇండస్ట్రీలోకి వచ్చి పనిచేస్తానని ఏ ఆడబిడ్డ, మగబిడ్డ అయినా అంటే వారిని ప్రోత్సహించి పంపాలని, తెలుగు సినీ ఇండస్ట్రీ గొప్పదని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. జీవితాంతం ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటానని తెలిపారు. ఆయన కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' భారీ విజయాన్ని అందుకుని రూ.300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో చిరంజీవి మాట్లాడారు. మళ్లీ విజయోత్సవాలను జరుపుకొనే వైభవాన్ని తీసుకొచ్చిన ఘనత దర్శకుడు అనిల్ రావిపూడికి దక్కుతుంది. ఇంతటి ఘన విజయాన్ని అందించిన తెలుగు సినీ ప్రేక్షకులకు ధన్యవాదాలు. సినిమా టీమ్ విజయానందాన్ని అనుభవిస్తుంటే, నాకూ సంతోషంగా ఉంది. అనిల్‌ను చూస్తుంటే రాఘవేంద్రరావుగారు గుర్తుకు వచ్చేవారు. రోజూ సెట్‌లో వినోదాన్ని పంచేవారు. ఈ మూవీ షూటింగ్‌కు వెళ్తుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ప్రతి సినిమా కష్టపడి పనిచేస్తాం. కానీ, కొన్ని సినిమా ఫలితాలు ఉత్సాహాన్ని ఇస్తాయి. అలాంటిదే ఈ మూవీ. ఈ సంక్రాంతికి దాదాపు అన్ని సినిమాలను ఆదరించారు.
సినిమాలో వెంకీ
ఉండాలని కోరుకున్నా. దాన్ని అనిల్ సాకారం చేశాడు. ఎంత పెద్ద స్టార్‌నైనా హ్యాండిల్ చేసే సామర్థ్యం అనిల్ రావిపూడికి ఉంది. మళ్లీ అనిల్‌తో చేసే అవకాశం మా ఇద్దరిలో ఎవరికి వస్తుందో చూడాలి.' ఇక నా కుమార్తె ఇండస్ట్రీలోకి వస్తానంటే ప్రోత్సహించిన తొలి వ్యక్తి మా అబ్బాయి రామ్‌చరణ్. 'రంగస్థలం' కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేసింది. సినీ కష్టం ఒక్కటే ఆయుధమని తెలుసుకున్న వ్యక్తి నా కుమార్తె సుస్మిత. సినీ ఇండస్ట్రీ అద్దంలాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితాన్నే ఇస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలన్నారు.. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు. నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది. ఇందులో చేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో ఉత్సాహంగా నటించారు. నయనతార సినిమాలో చేయడమే కాదు, ప్రమోషన్స్ కూడా చేసింది. ఆ మెరిట్ కూడా అనిల్‌కే దక్కుతుంది. సినిమా పరుగులు పెట్టడానికి ఎడిటర్ తమ్మిరాజు కారణం. ఇటీవల ఒకామె మాట్లాడిన వీడియో చూసి, భావోద్వేగానికి గురయ్యా. 'ఏమయ్యా.. చిరంజీవి ఎప్పటి నుంచో కష్టపడుతూనే ఉన్నావు. మమ్మల్ని ఆనందింపజేయడానికి ఓపిక ఉన్నా లేకపోయినా ఇప్పటికీ అలాగే పనిచేస్తున్నావు. డబ్బుల కోసం నువ్వు పనిచేస్తున్నావని నేను అనుకోను. నువ్వు ఇలా కష్టపడుతుంటే నాకు బాధగా ఉంది' అని అన్నారు. నిజంగా ఆ తల్లికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు చెబుతున్నా. చిరంజీవి మమ్మల్ని అలరించాలనే కోరుకునే మీ పాజిటివ్ ఎనర్జీ నుంచే నాకు ఈ శక్తి వస్తోంది. ఈ జన్మ ఉన్నంత వరకూ మిమ్మల్ని అలరిస్తూనే ఉంటాను అని చిరంజీవి అన్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.